సంపుటం 13 సంచిక 192 రిజిస్టర్ నం. H 45 ప్రాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 17 - 8 - 1960 బుధవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు: 7 నయాపైసలు

సిక్కింలాటరీ (H R C F.)
పొ॥ ముగింపు తేది 9-9-60 డ్రా తేది 24-9-60
గ్యారంటీ బైజులు రు. 1,75,000 లకు పైగా.
రత్నకోట లాటరీ (K. C. C. F.)
పొ॥ ముగింపు తేది 12-9-60. డ్రా తేది 25-9-60
గడచిన డ్రాలో రు. 4,65,000 లకు పైగా యివ్వబడినది.
టిక్కెటు చందా 1 టి. కి. రు. 1/-, 3 టి. 2/8, 6 టి. 4/8, 18 టిక్కెట్లు (సిక్కింలో 19 టిక్కెట్లు) గల 1 బుక్కు రు. 10/- 4 బుక్కులు రు. 36/- వెంటనే క్రింది కిస్ట్రిబ్యూటర్‌కు డబ్బు పంపి వక్కాకు రసీదులు పొందండి
గుంటూరు యతిరాజులు, శ్రీ పాండురంగా జనరల్ స్టోర్స్, మెయిన్ బజార్, విజయవాడ-1.

జంటనగరాలలో నిరుద్యోగ నివారణ

హైదరాబాద్, ఆగస్టు 16: పారిశ్రామిక సహకార సంస్థల ఫెడరేషన్ జంటనగరాలలో నిరుద్యోగ నిర్మూలన పథకము క్రింద కుట్టు అల్లిక చేతివృత్తుల కేంద్రాలను నిన్న కాచిగూడా, చెంచల్‌గూడా ఎ.సి.గార్డ్సు, ముషీరాబాదు, మైసారంలందు తెరచినది

కాచిగూడాలోని కేంద్రానికి సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమా బేగం ప్రారంభోత్సవం చేసినది ప్రభుత్వం నిరుద్యోగ నివారణకు ఎట్టి కృషి చేస్తున్నదో వివరించినది. చెంచల్‌గూడాలోని కేంద్రాన్ని శ్రీమతి ఖాతిజా అలం ఖుంద్ మరి తెరచినది.

ఆంధ్రసుండి బియ్యం సరఫరా నిలిపివేత



18వ స్వాతంత్ర్య వార్షికోత్సవాన్ని ఈనెల 15వ తేదీన దేశమంతా జరుపుకొన్నది. ఆనాడు ఢిల్లీలోని లాల్ ఖిల్లావద్ద వైమానిక నౌకాపదాతిదళ విన్యాసాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ తిలకించారు.

కేంద్రాన్ని కోర రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి వివరణ

వర్షాలు లేక పంటలస్థితి అసంతృప్తికరం

హైదరాబాద్, ఆగస్టు 16

రాష్ట్రంలో వర్షాలు లేక పంటల పరిస్థితి సంతృప్తికరంగా లేనందున యీ రాష్ట్రమునుండి దక్షిణ జోన్‌లోని ఇతర రాష్ట్రాలకు బియ్యము ఎగుమతిని నిలిపివేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము సంకల్పిస్తున్నదని వ్యవసాయమంత్రి శ్రీనూకల రామచంద్రారెడ్డి నేటి మధ్యాహ్నం విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

రాయలసీమ, తెలంగాణజిల్లాలలో అసలు యీ సంవత్సరం వర్షాలే పడలేదనీ, కోస్తాజిల్లాలలో కూడ మెరక ప్రాంతాలలోపరిస్థితి అలాగేఉన్నదనీ తనకు సమాచారం అందినట్లు మంత్రి అన్నారు. వర్షాల పరిస్థితి, తిండిగింజల ధరలు, నిల్వలు మున్నగు అంశాలపై వివరణాత్మకమయిన నివేదికను సమర్పించవలసిందిగా వివిధ జిల్లాల కలక్టర్లను తాను కోరానని, ఆ వివరాలు చేరినవెంటనే యీ రాష్ట్రం నుండి బియ్యం ఎగుమతిని నిలిపివేయుమని కేంద్రాన్ని కోరగలమనీ ఆయన అన్నారు.

దొంగరవాణానిరోధం

సరిహద్దు ప్రాంతాలలో చెక్‌పోస్టుల్ని క్రమపరచడంవలన దొంగరవాణా పూర్తిగా నిరోధించబడిందని మంత్రి అన్నారు.

అయినా వర్షాలు లేక పంటల పరిస్థితి ప్రభుత్వానికి ఆందోళన కలిగిస్తున్నది. తెలంగాణలో యీ ఆందోళన మరీ ఎక్కువగా ఉంది భారత ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన 500 టన్నుల బర్మా బియ్యం చిత్తూరు జిల్లాకు పంపబడినవి. ఆ జిల్లాలోనూ. యితర రాయలసీమ జిల్లాలలోనూ పంటల పరిస్థితి మరీ శోచనీయంగా ఉంది. వర్షాభావంవలన ఏర్పడిన పరిస్థితినిగమనించి ప్రభుత్వం తగుచర్యల్ని గైకొంటుంది.

ఎరువుల సరఫరా

ఈ మూడు మాసాలకు రాష్ట్రానికి 8,000 టన్నుల రసాయనిక ఎరువులు అదనముగా సరఫరా చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినది. ఆంధ్రప్రదేశ్‌కు 2,78,500 టన్ను అమ్మోనియం సల్ఫేట్ కావలసి ఉండగా లోగడ 55,860 టన్నులు కేటాయించబడినవి. భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయగా అదనముగా యీ కేటాయింపు జరిగింది.

మంత్రిపర్యటనానుభవాలు

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టర్ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్ నాయకత్వములో యిటీవల సోవియట్ యూనియన్‌లో పర్యటించిన వ్యవసాయ మంత్రుల ప్రతినిధివర్గ సభ్యుడైన శ్రీ రామచంద్రారెడ్డి తన రష్యా పర్యటనానుభవాల్ని వివరిస్తూ అక్కడి వ్యవస్థ మనదేశానికి సరిపడదనీ, మనదేశంలో కమ్యూనిజం ఎన్నటికీరాదని తానాశిస్తున్నాననీ అన్నారు.

రష్యానుండి మనంనేర్చుకోవలసిందిగా పనిచేయడం. అక్కడి స్త్రీలు పురుషులు కష్టించి పనిచేస్తారు ప్రతి కార్మికుడూ నెలకూ 350 రూబుల్స్ అయినా సంపాదిస్తాడు.

పరిధాని నెహ్రూ అన్నా, భారత ప్రజలన్నా శాంతి కాముకులని రష్యా ప్రజలకు చాలా గౌరవం. వారూశాంతి కాముకులే. యుద్ధాలలో నష్టపడి ఉన్నందున యుద్ధమంటే వారికి వైముఖ్యం ఉంది.

రష్యాలో యాంత్రికమయిన సమష్టి సేద్యమే అమలులో ఉంది ప్రైవేటు ఆస్తి అంటూ ఎవరికీ ఉన్నట్లు కనబడదు భూమి, యిల్లూ అన్నీ ప్రభుత్వానివే.

పరిపాలనాన్ని ఎవరూవిమర్శించరు అసలు రాజకీయాలే మాట్లాడరు. దైవభక్తి ఎవరికీ ఉండదు. ప్రజల ముఖాలలో చిరునవ్వు, ఉత్సాహం, కనిపించవు. సీరియస్‌గా ఉంటారు.

ఆర్థికంగా స్త్రీలు స్వతంత్రులు, అందుకే వ్యభిచారం ఉండదు. విడాకులు తక్కువ. అయితే రష్యాలో బీదవారు లేకపోలేదు. సమష్టి వ్యవసాయ క్షేత్రాలలో మట్టియిండ్లు గుడిసెలు కనిపించినవి. అయితే శరవేగముతో యిండ్లు నిర్మిస్తున్నారు.

రష్యాప్రజలు ఎవరూ తలకు నూనె రాయరు. చాలమందిగుండుచేయించుకొంటారు. ఎక్కువ మంది పిల్లలు పుట్టినవారికి బహుమతులిస్తారు పట్టణాలలో కుక్కల్ని పెంచనివ్వరు. మంచినీళ్లు మనుష్యులు త్రాగరు. అంతా వోడ్కా. విస్కీ త్రాగుతారు.

మనదేశంలోవలె ఎన్నికలుండవు. ఎవరినో నిర్ణయిస్తే అంతా అతనినే ఎన్నుకొంటారు



రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ డి. సంజీవయ్య సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్సులో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌ను తనఖి చేశారు.

మద్య నిషేధాన్ని గూర్చి ఒత్తిడి

కేంద్రం రాష్ట్రాలపై తేబోదని శ్రీపండిత్‌పంత్

కొత్తఢిల్లీ, ఆగస్టు 16

మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టుటకు కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడితెచ్చే ప్రశ్నే లేదని హోంమంత్రి పండిత్‌పంత్ నేడు లోక సభలో స్పష్టం చేశారు మద్యనిషేధంపై ప్రభుత్వ విధానాన్ని గూర్చి దేవకీనందన్ నారాయణ్ తదితరులు వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ మద్య నిషేధం రాష్ట్రాలకు సంబంధించిన అంశమన్నారు. కేంద్రం దీనినిగూర్చి తగు విధానాన్ని అనుసరించుటకు ప్రోత్సాహపరచవచ్చునన్నారు. మద్యనిషేధాన్ని అమలుపరచడానికై కేంద్రాన్ని ఏరాష్ట్రమైనా ఆర్థిక సహాయాన్ని కోరినదా?అని ఒకరు ప్రశ్నింపగా ఇంతవరకు ఏరాష్ట్రంగూడా ఆ విధంగా కోరినట్లు తాము ఎరుగమని ఒకవేళ్ళ ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం కోరినా ఆ అభ్యర్థనను కేంద్ర ఆర్థిక మంత్రి సానుభూతిపూర్వకంగా పరిశీలిస్తారని తాము ఆశింపబోమని అన్నారు. బాసప్పపెట్టి (కాం) పెద్ద పెట్టున దొంగసారాయి ఉత్పత్తి చేయబడుతూండటాన్నిబట్టి మద్య నిషేధం పూర్తిగా విఫలమైనట్లేకదా?

పండిత్‌పంత్;- మద్యనిషేధం లేని రాష్ట్రాలలో దొంగసారాయి ఉత్పత్తి చేయబడటంలేదా? మద్యనిషేధం విజయవంతం కావడంగూర్చి భిన్నాభిప్రాయాలున్నాయి. దీనివల్ల కనీసం బీద ప్రజలయినా లాభం పొందారు,

నాజీవితంలోనేనుహిందీ సామ్రాజ్యవాదతత్వాన్ని ప్రోత్సహించబోను

మద్రాసు బహిరంగ సభలో రాష్ట్రపతి డా॥ ప్రసాదు ప్రకటన

మద్రాసు, ఆగస్టు 16

"హిందీ సామ్రాజ్య వాద తత్వం" అంటూ ఏ మాత్రం ఉండదని నిన్న ఒక బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ప్రకటించారు.

మెరినాబీచ్‌లో నిన్నపర్యాటయిన స్వాతంత్ర్య దినోత్సవ సభకు 2 లక్షలమంది హాజరైనారు.

హిందీనీ గురించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ జీవితమంతా సామ్రాజ్యవాదులతో పోరాడిన మేము హిందీ సామ్రాజ్యవాద తత్వాన్ని ప్రదర్శించనియం అని ప్రకటించినప్పుడు ఆయన స్వరం గాద్గదికమైంది, ప్రజలు హర్షధ్వానాలుచేశారు.

"ఏ రకంగానూ సామ్రాజ్యవాద తత్వాన్ని నేను పోత్సహిస్తానని ఈ నావృద్ధాప్యంలో భావించకండి. నా జీవితంలో నేను అలాంటి పని చేయను" అని డా॥ ప్రసాద్ దక్షిణాది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈఉదయం రాష్ట్రపతి డా॥ ప్రసాద్ మద్రాసు పరిశ్రమల మంత్రితో కలిసి గిండీలోని పారిశ్రామిక కేంద్రాన్ని సందర్శించారు

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కుఆగస్టు 17

ప్రారంభము	80—83
ముగింపు	80—88

నగరంలో స్వాతంత్ర్య దినోత్సవం:

రాజభవన్లో అన్నింటా పొదుపు: గవర్నరు సచార్ నూతన శపథం

జాతి ఆర్థిక స్వాతంత్ర్యానికై ప్రజలెల్లరు జీవితాల్ని పునరంకితం చేయాలని

ముఖ్యమంత్రి ఉద్బోధ

దీపోత్సవాలు, జండా వందనాలు, కీడలు ఉత్సాహవిన్యాసాలు

హైదరాబాద్, ఆగస్టు 16

రాష్ట్రగవర్నరు శ్రీ భీమసేనసచారు పొదుపుఉద్యమానికి, హైదరాబాదులో నిరుద్యోగ సమస్యా నిర్మూలనానికి ఉద్దేశించిన కేంద్ర పథకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు జరుపడం నిన్న రాష్ట్ర రాజధానిలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలోని ప్రధానఘట్టాలు. సికింద్రాబాదు పెరేడు మైదానంలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య గౌరవవందనంస్వీకరించారు.

రాష్ట్ర రాజధానిలో ప్రతిచోట ప్రభాత్ ఫేరీలు, జండా వందనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు సాగాయి రాత్రికి జంటనగరాలలోని ప్రభుత్వ భవనాలు కనువిందుగా విద్యుదీకరింపబడ్డాయి. పబ్లిక్ గార్డెన్స్, సెక్రటేరియట్ భవనాల అలంకరణను చూడడానికి వేలాది ప్రజలు వచ్చారు, గోషామహల్ స్టేడియంలో సికింద్రాబాద్ కర్బలా మైదానంలో మరికొన్ని చోట్ల రాత్రి బాణసంచా కాల్చబడింది కూడా.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిన్న ఉదయం రాజభవన్‌లో జరిగిన సమావేశంలో గవర్నర్ శ్రీ సచార్ పొదుపు శపథంపై సంతకము చేశారు. ఏడాది పాటు తాను ఎట్టి విలాసాలకు గానీ ఖర్చు జరపననీ, రాజభవన్ ఖర్చులు తగ్గిస్తాననీ. ఆహారం, దుస్తుల విషయాల్లో పొదుపుగా ఉంటాననీ ఆయన శపథంచేశారు.

ఇలాంటి శపథాల పత్రాలపైన శ్రీమతి లలితా సచార్, ఇతర రాజభవన సిబ్బంది కూడా సంతకాలు చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఉదయం కోఠీ వద్దగల 1857 మృతవీరుల స్మారక చిహ్నంవద్ద పతాకాన్ని ఎగురవేశారు తరువాత ఆయన సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో సైనిక, వైమానిక, రాష్ట్ర పోలీసు, ఎన్ సి సి. దళాలు పాల్గొన్న కవాతు ప్రదర్శనను తిలకించి గౌరవ వందనం స్వీకరించారు.

రాష్ట్ర రాజధానీ నగరంలో నిరుద్యోగ నిర్మూలనకై ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వ పథకం క్రింద ఏర్పాటైన టైలరింగ్—ఎంబ్రాయిడరీ-చేతివృత్తుల కేంద్రానికి ముఖ్యమంత్రి శ్రీదామోదరం సంజీవయ్య నిన్న ప్రారంభోత్సవం జరిపారుకూడా. ఈ కేంద్రం పారిశ్రామిక ప్రాంతంలో ఏర్పాటైంది. నగరంలో నిన్న ఇలాంటి నాల్గు కేంద్రాలకు ఇతరచోట్ల కూడా ప్రారంభోత్సవాలు జరిగాయి.

జాతీయ గీతాలాపనలతో జాతీయ పతాక రెపరెపలతో నిన్నటి ఉదయం నగరమంతటా- అంతేకాదు రాష్ట్రమంతటా-ఒక సంగీత వాతావరణం శుభోదయస్ఫూర్తి వాతావరణం వ్యాపించాయి. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ భవనంపై మేయర్ శ్రీ దుసాజ్, గాంధీ భవన్ పై పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి జాతీయ పతాకాలు ఎగురవేశారు. ప్రతి ప్రభుత్వ భవనంపైన దాదాపు ప్రతి ఇంటిపైనా మువ్వన్నెల జండా నిన్న ఎగిరింది.

నిన్న సాయంత్రం స్వాతంత్ర్యదిన వేడుకలు జరిగాయి. గోషామహల్ స్టేడియంలో గవర్నర్ జట్టుకు ముఖ్యమంత్రి జట్టుకు మధ్య ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. రెండు సంవత్సరాల క్రితం మానివేయబడిన గవర్నర్ విందు కార్యక్రమం స్థానే జరిగిన యీ క్రీడను గవర్నర్, ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు అశేష ప్రజానీకం తిలకించారు.

జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు జండాలు ఎగురవేసి పోలీసు దళాల గౌరవ వందనాల్ని స్వీకరించారు.

గవర్నరు శపథోత్సవం

గవర్నరు దంపతులు ఇతర సిబ్బంది పొదుపు శపథాలపై సంతకాలు చేయడంద్వారా రాజభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడింది.

రాజభవన్‌లో విందులు వేడుకలు చాలాభాగంతగ్గించివేస్తానని జరిగే కొద్దిపాటివిందులకైనా పదార్థాల బాహుళ్యంతగ్గించబడుతుందనీ స్వయంగా తాను ఆహారవిషయంలో దుస్తులవిషయంలోపొదుపును పాటిస్తాననీ గవర్నర్ శ్రీ సచార్ ప్రకటించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ఇతరరాష్ట్రాల అధిపతులు, విదేశీప్రముఖులు వచ్చినప్పుడే తప్ప ఇతరసందర్భాల్లో విందులనేవే రాజభవన్‌లో జరుగవనీ, అవైనా ముమ్ముందు చాలతక్కువసంఖ్యలో ఉండగలవనీ ఇంకా రాజభవన్‌లో విలాసాలపట్లకూడా ప్రజాభిప్రాయ విరుద్ధంకాకుండేట్లుగా పొదుపు అనుసరింపబడుతుందనీ శ్రీ సచార్ వెల్లడించారు. రాజభవన్‌లో జరుపబడే పొదుపు ప్రజలకు మార్గదర్శకమై వారినుండి అభివృద్ధి కార్యక్రమాల కవసరమైన స్ఫూర్తిని బలాన్ని వెలువరించగలదని ఆయనఆశించారు. ఈ పొదుపుఉద్యమంపట్ల ద్రవ్యోల్బణస్థితిని దూరవరచి ధగలపరిస్థితిని అందుబాటులోకి తెచ్చి దేశార్థిక పునరుద్ధరణకు తోడ్పాటు అవుతుందని గవర్నర్ అన్నారు. ఈ విషయమై తాను రెండేళ్లుగా ఆలోచిస్తున్నాననీ రెండేళ్ళనుండి రాజభవన విందు (స్వాతంత్ర్య దినంనాడు) మానివేసి ఎక్కువమంది ప్రజలు పాల్గొనగలిగేట్లు క్రీడోత్సవం ఏర్పాటుచేస్తున్నాననీ గవర్నర్ ప్రస్తావించారు.

గవర్నర్ అతిథిగా ఉన్న స్వామీ శాంతానంద యీఉద్యమాన్ని ఆశీర్వదించారు.

ముఖ్యమంత్రి ఉద్బోధ

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పెరేడ్ మైదానములో గౌరవవందనాన్ని స్వీకరిస్తూ ఎన్నోకష్టాలనుఎంతోత్యాగాన్ని ధారపోసి సంపాదించిన మన స్వాతంత్ర్యాన్ని సంరక్షించుకోడానికై కంకణధారులు కావలసిందిగా ప్రజల్ని ఉద్బోధించారు.

స్వాతంత్ర్య సంపాదనవల్ల ప్రజలు గర్వంతో జీవించగల అవకాశం లభించింది; ఇకఇప్పుడు నిరంతరం శ్రమించి ఆర్థికస్వాతంత్ర్యాన్ని సాధించడం ద్వారా ప్రజలు సుఖజీవితాల్ని గడిపే అవకాశాన్ని మనం సాధించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రపంచ దేశాల్లో భారత దేశం ప్రధాన స్థానం వహించేందుకు అవసరమైన సాంఘికార్థిక ప్రగతిసాధ

(నాలుగవపేజీ చూడుడు)

ఇండియా-చైనా సరిహద్దు సంప్రదింపులు

నేడే చైనా ప్రతినిధివర్గం ఢిల్లీరాక

న్యూఢిల్లీ, ఆగస్టు 16

ఇండియా-చైనా సరిహద్దు వివాదంలో అధికార్ల స్థాయిలో జరుగుతున్న సంప్రదింపులో రెండవ ఘట్టాన్ని ప్రారంభించుటకు ఈ బుధవారం రాత్రి చైనీస్ ప్రతినిధివర్గం ఢిల్లీకి రాగలదు.

చైనీస్ విదేశ వ్యవహారాల ఆసియన్ అఫేర్స్‌శాఖ డైరెక్టర్ చాంగ్ లెన్ మరో చైనా విదేశాంగ శాఖ అర్గురు అధికారులు ఈ ప్రతినిధి వర్గములో ఉంటారు. రంగూన్ నుండి వీరు వస్తారు. సంప్రదింపుల కాలంలో ఢిల్లీలోని చైనారాయబార కార్యాలయంలో బస చేస్తారు. భారత ప్రతినిధి వర్గానికి ఈ సంప్రదింపులో నార్త్ డివిజన్ డైరెక్టర్ జగత్ మెహతా నాయకత్వం వహిస్తారు.

లుముంబా-హామర్షెల్డులమధ్య తీవ్ర విభేదాలు

సమితి ఉన్నత కార్యదర్శిపై కాంగోప్రధాని అవిశ్వాస ప్రకటన: భద్రతాసంఘసమావేశంలో నివేదించడానికి హామర్షెల్డు ప్రయాణం

లియోపాల్డువిల్లి, ఆగస్టు 16

కాంగోప్రధాని పాట్రిస్ లుముంబా ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి దాగ్ హామర్షెల్డు పట్ల అవిశ్వాసాన్ని ప్రకటించాడు. కాంగోలో సమితి దళాలపట్ల ఏర్పడిన అభిప్రాయ భేదాల్ని గూర్చి భద్రతాసంఘానికినివేదించడానికై హామర్షెల్డు న్యూయార్కుకు ప్రయాణం తలపెట్టాడు.

లుముంబాదృక్పథంకూడ భద్రతా సంఘానికి తెలియజరిచేందుకై కాంగో ప్రతినిధివర్గాన్ని న్యూయార్కుకుబయలుదేరదీస్తూ హామర్షెల్డు ప్రయాణాన్ని ఈరాత్రికి వాయిదావేసుకోవలసిందనీ తన ప్రతినిధివర్గాన్నికూడా యీ రాత్రికి హామర్షెల్డుతో పంపుతాననీ లుముంబా కోరాడు.

తనకూ లుముంబాకు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రచురణ అనంతరం హామర్షెల్డు న్యూయార్కు ప్రయాణం తలపెట్టాడు. ఒక లేఖలో లుముంబా తనపూతనప్రజలకూ హామర్షెల్డుపైవిశ్వాసం నశించినట్లువ్రాశాడు

భద్రతా సంఘం తీర్మానాలను అమలుపరచేనిమిత్తం 14 తటస్థ రాజ్యాల కమీషన్‌ను కాంగోకు పంపాలని భద్రతాసంఘాన్ని లుముంబాకోరుతున్నాడుకూడా లుముంబా కోరిన 14 రాజ్యాలు ఇవి: ఇండియా, సిలోన్, మొరాక్కో, ట్యునీషియా, ఇథోపియా, ఘానా, గినియా, యు. ఏ ఆర్, సూడాన్, లైబీరియా, మాలి, బర్మా, అఫ్‌గనిస్థాన్, లెబనాన్.

హామర్షెల్డు యిటీవల జరిగిన భద్రతాసంఘ సమావేశంనుండితిరిగివచ్చిన తరువాత తనను తనకిమాండ్లను నిర్లక్ష్యంచేస్తూ పాంబే (కటాంగా అధ్యక్షుడు) రూపొందిస్తున్న బెల్జియం కోర్కెలకే దాసుడైపోతున్నాడని లుముంబా ఆరోపించాడు.

లుముంబాఆరోపణలు నిరాధారాలనీ అన్యాయపూరితాలనీ హామర్షెల్డు వ్యాఖ్యానించాడు.

కటాంగాకు హామర్షెల్డుతోపాటు వెళ్ళదలచిన లుముంబా తాను లేకుండానే స్వీడిష్ దళాలతో హామర్షెల్డు కటాంగాకుపోవడంతో ఇరువురిమధ్య అభిప్రాయ భేదాలు తలెత్తాయి.

హామర్షెల్డు న్యూయార్కు ప్రయాణంగురించి గాని, లుముంబా తటస్థ రాజ్యాల కంపన్ సూచనను గురించి గాని న్యూయార్కులోని సమితి కార్యాలయంనుండి ఎట్టి వ్యాఖ్యానం జరుగలేదు.

భద్రతాసంఘ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా లియోపాల్డువిల్లి నుండి హామర్షెల్డు న్యూయార్కుకు కేబుల్ ద్వారా తెలిపి ప్యారిస్‌నుండి న్యూయార్కు వెళ్లేందుకు హామర్షెల్డుగతరాత్రే బయలుదేరాడు బుధవారంగాని గురువారంగాని భద్రతాసంఘ సమావేశాన్ని ఏర్పాటుచేయించాలని ఆతడు సూచించాడు.

కాంగో ప్రతినిధివర్గాన్ని తనతో పంపుతానంటూ ఒకరోజు ఆగవలసిందిగా లుముంబా చేసిన ప్రకటనను హామర్షెల్డుతెక్కచేయక రాత్రేప్రయాణమై ప్యారిస్ వెళ్ళాడు.

ప్రేమ వ్యవహారంలో మోసపు కేసు

హైదరాబాద్, ఆగస్టు 16

లేడీటీచర్ మిస్. పంకజం తన్ను పెండ్లిచేసుకుంటానని మోసగించాడని కాకినాడ రిటైర్డ్ స్కూలర్ వేణుగోపాల్‌పై తెచ్చిన అభియోగంమీద శ్రీవేణుగోపాల్ పెట్టుకున్న రివిజన్ పిటిషన్ విచారణలో ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు జస్టిస్ పాచ్. ఎ అయ్యర్ ముందు ఉభయ పక్షాల వాదనలు పూర్తి అయినవి.

ఈ కేసులో తీర్పుఇంకాఇవ్వబడలేదు,

రాష్ట్రపతి ఢిల్లీప్రయాణం

మద్రాసు, ఆగస్టు 16

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ 11 రోజుల పాటు మద్రాసు రాష్ట్రంలోపర్యటించి నేడు ప్రత్యేక రైలులో ఢిల్లీకిబయలుదేరారు.

గవర్నర్ విష్ణురాంమేధి, ముఖ్యమంత్రి కామరాజ్ నాడార్, యితర అధికార అనధికార ప్రముఖులు స్టేషన్‌లో వీడ్కోలిచ్చారు.

ఆగస్టు 15న మద్రాసుకు రాష్ట్రపతి వచ్చినప్పుడు పౌరుల తరఫున స్వాగతమిచ్చిన మేయర్ ఎం. ఎస్. అబ్దుల్ ఖాదర్ (ద్రావిడకజగం) వీడ్కోలిచ్చిన వారిలో లేరు. మద్రాసు షెరీఫ్ లోగనాథ ముదలియార్ పౌరులకు ప్రాతినిధ్యం వహించారు.

మద్రాసు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన సందర్భములో తీసినఫోటోల ఆల్బంను కామరాజ్ డా॥ ప్రసాద్‌కు బహూకరించారు.

మా డ్రైక్లీనింగ్ వల్ల
మీ యొక్క దుస్తుల అందముగా వుంచి,
యెక్కువ కాలము మన్నునట్లు చేయును!
ఫ్యాషన్స్ ఎలెక్ట్రిక్ డ్రైక్లీనర్స్ | క్వాలిటీ క్లీనర్స్
(A. A.)

మైసూరు కాంగ్రెసు వ్యవహారాలు

కాంగ్రెసు హైకమాండు పరిశీలనకు వెళ్లేఅవకాశం

బెంగుళూరు, ఆగస్టు 16

మైసూరు ప్రభుత్వంపై చేయబడిన ఆరోపణలపై గత నాలుగురోజుల నుండి మైసూరు లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ జరిపిన చర్చలందు ఎట్టి పరిష్కారమూ కుదరలేదు. ఈవ్యవహారం కాంగ్రెసు అధ్యక్షులు మరియు హైకమాండు ముందుకు పోగలదని తెలుస్తున్నది.

మంత్రివర్గంపై వేయబడిన 29ఆరోపణల మైసూర్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ ఈ నాలుగురోజులలో 41 గంటలు చర్చించినది.

విశాఖపట్టణం-కాకినాడ మధ్య లైట్‌హౌసు

బ్రిటన్‌లో పరికరాల తయారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 16

పూర్తిగా విద్యుచ్ఛక్తితో పనిచేసే లైట్‌హౌసు భారతదేశంలో తూర్పు తీరాన విశాఖపట్టణంకాకినాడలమధ్య వెలకొల్పనున్నారు.

మనిషి అవసరం లేకుండా పనిచేసే "ఆటోమాటిక్ లైట్ హౌస్‌ల"లో ఇదే మొదటిది. దీనికి అవసరమయ్యే పరికరాలు బ్రాలీ (ఇంగ్లండు) స్టోన్-ఫ్రాన్స్ లిమిటెడులో తయారైనది. ఎవరి ప్రమేయం లేకుండా ఆరు వారాలు పనిచేస్తుంది యీ లైటు హౌసు. చుట్టూ ఎనిమిది కటకటాల తెరలుగల ఈపరికరం గుండ్రముగా తిరుగుతూంటుంది. శక్తిమంతమైన కాంతి కిరణాలు ప్రసారమవుతవి. కటకం 24.000 కాండిల్సు శక్తిగలది. 24న్నర సముద్రపుమైళ్లమేర కాంతిని ప్రసరింపచేస్తుంది. పరికరంలోని పెద్ద దీపం ఒకవేళ ఆరిపోతే దానికి బదులు వెంటనే వాడుకలోని రావడానికి సిద్ధంగా రెండుదీపాలుంటవి. సూర్యాస్తమయానికి ఓ గంటముందుగా యీ పరికరం పని ప్రారంభించుతుంది కటకముతిరగనారంభించుతుంది. సూర్యోదయం తరువాతగంటకు దీపం దానంతట అదిఆరిపోతుంది విద్యుచ్ఛక్తిజనరేటర్లుజాటరిని "రీఛార్జి" చేయనారంభించుతవి. రోజూఇట్లాగేజరుగుతుంది:

అత్యాధునిక లినో టైపుల ఉత్పత్తి

భారతదేశంకోసం

లెనిన్‌గ్రాడులో కృషి

లెనిన్‌గ్రాడు, ఆగస్టు 16

భారతదేశంకోసం అత్యాధునికమైన "ఎస్-11" నమూనా లినో టైపులు లెనిన్ గ్రాడులోనిఒకయంత్రాగారంలో తయారవుతున్నాయి. అతి క్లిష్టమైన ముద్రణపనులకుగూడ యీ లినో టైపు ఉపయోగపడుతుంది.

ఈ యంత్రాగారం మడవటానికి ఉపయోగపడే యంత్రాలూ లినో టైపు మాట్రిస్‌లను కూడా భారతదేశంకోసం తయారుచేస్తున్నది.

భారతదేశం ఇచ్చిన ఆర్డర్లు పూర్తి చేయటానికి లెనిన్‌గ్రాడ్ ఆర్థిక ప్రాంతములోని 31 యంత్రాగారాలు ఇప్పుడు పనిచేస్తున్నాయి.

ఉష్ణప్రాంతాల్లో చక్కగా పని చేయటానికి వీలైన విధంగా ఈ యంత్రాలన్నీ నిర్మింపబడుతున్నాయి,

లెనిన్‌గ్రాడు భారతదేశానికి ఎలక్ట్రిక్ యంత్రాలను, ఆటోమేటిక్ అర్కు వెల్డర్లను. ఎక్సురే, రసాయనిక యంత్ర సాధనాలనుకూడా సరఫరా చేస్తున్నది.

దేవరకొండ తాలూకలో నీటి కరువు

దేవరకొండ, ఆగస్టు 16

దేవరకొండ తాలూకా గ్రామాలలో సుమారు రెండు మాసముల నుంచి వర్షములులేక పశువులకు మేత దొరుకక చాలావరకునష్టపడుచున్నవి. చెరువులలో కుంటలలో నీరు లేనందున పంటలకు హానికలుగుచున్నది. బావులలో నీరు లేనందున ప్రజలు అవస్తపడుచున్నారు. శ్రీనల్లగొండ కలెక్టరు ఈవిషయమై దృష్టి సారించేస్తున్నారు. ప్రజలు చాలా భయపడుచు 31 సంవత్సరములముందు ఇటువంటి కరువు వచ్చినదని అనుకొనుచున్నారు. ప్రభుత్వమువారు ముందుముందుగా ఈవిషయమును గమనించి తగుశ్రద్ధ తీసుకోగలందులకు తాలూకా ప్రజలు కోరుకొనుచున్నారు. (ఆ. వి.)

ఆఫ్ఘనిస్థాన్‌లోకి రెండు పాక్ విమానాల ప్రవేశం

కాబుల్, ఆగస్టు 16

రెండుంపాకిస్తాన్ విమానాలు ఆగస్టు వాయుపరిధిని ఉల్లంఘించగా అవి జాంఘార్ వద్ద బలవంతంగా దింపబడినాయని ఆఫ్‌గన్ రక్షణమంత్రాంగము తెలుపుతున్నది. వీని వైమానికుల ఆఫ్‌గన్ ప్రభుత్వం విచారణ చేస్తున్నది. పాకిస్తాన్ ప్రభుత్వాన్నిగూడ ఈ సంబంధంగా ఆక్షేపణలు తెలుపబడినవి.

శార్వరి సం॥ శ్రావణ బ॥ ఏకాదశి పూర్తి. మృగశిర సా 4-9 రా వ 1-36 తు: 3-24 వరకు (శాలివాహన శకము: 26-5-1882) 1960 ఆగస్టు 17 బుధవారము

"స్థల ముఖ్యము గయ్యెడు పేర్కల యగూళ్ళులనెల్ల వెరవు గలిగిన విశ్వాసులం బ్రభుత యిచ్చి భూపతి నిలుపవలయు పర్ణ రక్షణీయత వెలయన్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 17

బుధవారము

విద్యారంగములో ఆందోళనలు

ఈనాడు మన దేశములో విద్యారంగమున ఆందోళనలు అధికముగా కనుపించుచున్నవి. ఒకవైపున విద్యాప్రమాణాలు పతనమగుచున్నవని సర్వత్ర అసంతృప్తి వ్యాపించియుండగా మరొకవైపున క్రమశిక్షణకు భంగకరములైన సంఘటనలు జరుగుట భావితరముల అభివృద్ధికి యేమాత్రము శ్రేయస్కరము కాజాలదు. విద్యారంగములో క్రమశిక్షణ మిక్కిలి ముఖ్యమైనది. క్రమశిక్షణ లేకపోయినచో సక్రమ విద్యాభ్యాసము జరుగుట సాధ్యము కాజాలదు. లేత వయసులో బాలబాలికలు ఆందోళనాత్మకమైన దృక్పథమును పెంపొందించుకొనుట క్షేమకరము కాజాలదు.నియమపాలనము దౌర్బల్యమునకు చిహ్నము కాదు; నిజానికి క్రమశిక్షణ బలముయొక్క చిహ్నము మాత్రమే. విద్యా వైజ్ఞానిక సంపదతోపాటు శీల సంపదకూడ ముఖ్యమైనదనియు, అందుకు అనుగుణముగావిద్యార్థులు తమ వ్యక్తిత్వములను రూపొందించుకొనవలెననియు యీనాడు విద్యారంగములో ఆసక్తిగలవారందరును గుర్తించవలసిన ఆవశ్యకత యెంతయో కలదు.

మన విశ్వవిద్యాలయాలలో చెలరేగుచున్న అలజడులు అందరికి తెలిసియేయున్నవి. గడచిన కొన్ని సంవత్సరాలలో దేశములోని విశ్వవిద్యాలయాలయందు ఆందోళనలు చెలరేగి, కొన్ని సందర్భాలలో విశ్వవిద్యాలయాలను కొంతకాలము వరకు మూసివేయవలసిన పరిస్థితికూడ సంభవించినది. ఈ పరిస్థితి అభిలషణీయమైనది కాజాలదు. విశ్వవిద్యాలయాలలో యువజనోత్సవాల సందర్భమున జరిగిన అలజడులు మన విద్యారంగమునకు గౌరవమును తెచ్చునవిగా లేవు. విద్యార్థుల కాలము పరియత్తి యిటువంటి ఆందోళనలపుడ వ్యర్థము చేయుట దేశాభ్యుదయమునకు ప్రబల ప్రతిబంధకమని నిస్సందేహముగా చెప్పవచ్చును.

ఈ ఆందోళనల సందర్భమున గమనించవలసిన కొన్ని సంగతులుకూడ కలవు. కొన్ని సందర్భాలలో ఉపాధ్యాయులు ప్రత్యక్షముగానో లేక పరోక్షముగానో యీ ఉద్యమాలకు నాయకత్వము వహించుటయో లేక సలహాలను యిచ్చుటయో జరుగుచున్నదని తెలియుచున్నది. విద్యార్థి- ఉపాధ్యాయుల సంబంధాలు గూడ సంతృప్తికరముగాలేని నిదర్శనాలను యెన్నింటినైనను చూపించవచ్చును. ఉపాధ్యాయులకు శిష్య వాత్సల్యము మరియు విద్యార్థులకు గురుభక్తిలేని పరిస్థితి విద్యాభివృద్ధికి అత్యంత హానికరమైనది.ఇందుకు కారణాలు యెన్నియో కలవని చెప్పవచ్చును. ఈ కారణాలను అన్వేషించి వానిని తొలగించుప్రయత్నము గావించవలసి యుండును. ఉపాధ్యాయుల ప్రత్యేక సమస్యలను గమనించవలసియుండును. కాని, యీ సమస్యల కారణముగా ఉపాధ్యాయులు విద్యాసంస్థలకు హానికరమైన విధముగా వ్యవహరించుట సమర్థనీయము కాజాలదు. ఉపాధ్యాయుడు రాజకీయ నాయకుడుగా మారు పరిణామము దేశానికి అత్యంత అనర్థదాయకము. విశ్వవిద్యాలయాల స్వయం పరిపాలనాధికారము పేరుతో అధ్యాపకులు తమ కర్తవ్యములను విస్మరించి, విద్యారంగమునకు సంబంధించని ఉద్యమాలతో ప్రమేయము పెట్టుకొనుట సరియైన పద్ధతి కాజాలదు.స్వయం పరిపాలనాధికారము విద్యారంగమునకు మరియు వైజ్ఞానిక సమస్యలకు పరిమితము కావలసియుండును.

ఈమధ్య కొంతకాలముక్రింద మన దేశములోని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు సమావేశమై యీ సమస్యలను చర్చించి, రాజకీయ పక్షాలు విద్యాసంస్థలలో జోక్యము కలిగించుకొనరాదని తీర్మానించియుండిరి. ఈ తీర్మానము గమనించదగియున్నది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీ మాలి పార్లమెంటులో యీ తీర్మానమునుగూర్చి ప్రస్తావించుచు, యీ విషయమై తగు చర్య తీసికొనుటకు ప్రభుత్వము ఆలోచించుచున్నదని తెలిపియుండిరి.పదుసైదు సంవత్సరాల కన్న తక్కువ వయసుగల విద్యార్థులనుగూడ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొనుట జరిగిన సంఘటనలను గూర్చి డాక్టర్ శ్రీ మాలిగారు వివరించియుండిరి. కావున విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కొరకు వినియోగించుకొను పద్ధతికి స్వస్తి చెప్పవలసియుండును. రెండు వారాల క్రింద లక్నో విశ్వవిద్యాలయములో చెలరేగిన అలజడులు విద్యారంగమునందు ఆందోళనలను నివారించవలసిన ఆవశ్యకతను మరొక పర్యాయము ఉద్ఘాటించుచున్నవి. ప్రభుత్వము ఉత్తరప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాల పరిస్థితులను విచారించుటకు న్యాయమూర్తులు, విద్యావేత్తలు మరియు అనుభవజ్ఞులైన పెద్దలతో ఒక సంఘమును నెలకొల్పినది. వీరు అన్ని విషయాలను సమగ్రముగా పరిశీలించి, రెండు నెలలలో తమ నివేదికను భారతప్రభుత్వానికి అందజేయగలరు. ఈ సంఘము అన్ని విషయాలను, సమస్యలను సంపూర్ణముగా విచారించి, తన నివేదికలో నిర్మాణాత్మకమైన సూచనలు గావించగలదని ఆశించుచున్నాము. విద్యారంగములో దేశ క్షేమమునకు అనుగుణమైన ప్రశాంతత నెలకొనవలసిన ఆవశ్యకత యీనాడు యెంతయో కలదని నిస్సందేహముగా చెప్పవచ్చును.



అమెరికా రాయబారి ఎల్స్‌వర్తు బంకర్ ఇటీవల గిండీ పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించాడు.

పరిశ్రమలకు పరిశోధన వెన్నెముక

మద్రాసులో రాయబారి బంకర్ అభిభాషణ

మద్రాసు, ఆగస్టు 16

పరిశ్రమల అభివృద్ధికి పరిశోధన వెన్నెముక వంటిదని మద్రాసుకు వచ్చిన అమెరికా రాయబారి ఎల్సువర్తు బంకర్ సెంట్రల్ లెదర్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ పరిశోధకుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నాడు. ఇండియాలో పంచవర్ష ప్రణాళికల ద్వారా త్వరిత గతిని పరిశ్రమలు ఏర్పడుతుండటంతో పరిశోధన కృషి ప్రాధాన్యం రోజురోజుకీ హెచ్చుతున్నదన్నాడు.

తాను ఈ మధ్య అమెరికా వెళ్ళినప్పుడు అమెరికన్ పత్రికా సంపాదకుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ మరొక దశాబ్దంలో ఇండియా స్వయం అభివృద్ధి సాధన దశను చేరుకుంటుందని చెప్పిన మాటల్ని జ్ఞాపకం చేశాడు.

గిండి పారిశ్రామిక ఎస్టేట్ చూచిన మీదట దిగుమతి చేసుకునే సరుకులకు బదులుగా దేశీయ వస్తువులనే ఎక్కువగా వాడటం జరుగుతున్నట్లు గమనించానని బంకర్ అన్నాడు. దేశాభివృద్ధితోపాటు పరిశోధన కూడా పెరుగుతున్నదనటానికి ఇదే మరొక నిదర్శన మన్నాడు.

అమెరికాలో పరిశ్రమలకు పరిశోధన వెన్నెముక లాగా ఉంటున్నదనీ, కొత్త కొత్త, కొత్త వస్తువులు తయారీకి పరిశోధన అవకాశం కల్పిస్తున్నదనీ. పరిశ్రమలలో కొత్త పద్ధతులు కూడా పరిశోధనవల్ల తెలియవస్తున్నవనీ, ఆయన అన్నాడు. "మా దేశంలో భారీ ఎత్తున ఉత్పత్తులకు పరిశోధన ఒక ముఖ్య కారణంగా ఉంటున్నది. ఉత్పత్తి, పంపిణీ ఒక క్రమంలో జరిగేలాగా చేసుకోటానికి సైతం పరిశోధన తోడ్పడుతున్నదన్నాడు.

అమెరికాలో ప్రభుత్వం పరిశ్రమలు, విద్య, సాంకేతిక సంస్థలు పరిశోధన కోసం ప్రతి సంవత్సరం దాదాపు 400 కోట్ల డాలర్లు ఖర్చు పెడుతున్నవని ఆయన తెలిపాడు.

బంకర్ 9వ తేదీన మద్రాసు వచ్చాడు, ఆయన రేపు వెళ్ళిపోతారు.

వెల్లూరు మెడికల్ కాలేజి హాస్టలు భవనాలకు రాయబారి బంకరు శంకుస్థాపన

అమెరికారాయబారి బంకర్ 12వ తేదీన వెల్లూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజి హాస్టల్ భవనాలకు శంకుస్థాపనచేశారు. ఈ ఆస్పత్రి కళాశాల వజ్రోత్సవాల సందర్భంలో ఈ శంకుస్థాపన జరిగింది. వజ్రోత్సవాలను రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు.

శ్రీ బంకర్ ఈ ఆస్పత్రి అభివృద్ధి గాంచుతున్న తీరు మెచ్చుకొంటూ ప్రతిసారి ఒక కొత్తపని జరిగినప్పుడు దానివల్ల మొత్తం సంస్థకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేవిధంగా ఈ అభివృద్ధి పథకం రూపొందిందన్నారు. ఈ అద్భుతఅభివృద్ధికి దూరదృష్టి, విశ్వాసంకారణమన్నాడు. ఈసంస్థ వ్యవస్థాపకురాలు స్వర్గీయ డాక్టర్ ఐడా స్కడ్డర్ ప్రస్తుత డైరెక్టర్ డాక్టర్ జె.ఎస్. కార్మన్ ఇటువంటి దూరదృష్టి విశ్వాసాలను ప్రదర్శించారని అమెరికా రాయబారి ప్రస్తుతించారు.

ఇక్కడే వుండి పనిచేసేవారికి ఇటువంటి సౌకర్యం కల్పించడంవల్ల నవ భారత ప్రజానీకానికి వీరు మరింత బాగా సేవచేయగల్గుతారన్నారు శ్రీ బంకర్.

భారతదేశాన్ని ప్రజాస్వామిక ప్రధాన అది ఈనాడున్న ఉన్నత స్థితికి నడిపించటంలో భారతప్రధానమంత్రి నెహ్రూ, రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ మద్రాసు మంత్రి సుబ్రహ్మణ్యం (శ్రీ సుబ్రహ్మణ్యం ఈశంకుస్థాపన ఉత్సవానికి అధ్యక్షత వహించారు) వంటి నాయకులను శ్రీ బంకరు శ్లాఘించారు. భారతదేశం ఈనాడు ప్రపంచ సంఘటనలపై గొప్పపలుకుబడి కల్గి ఉంటున్నదన్నారాయన.

కొత్త పట్టణం సముద్రపు రేవు అభివృద్ధి

ఒంగోలు పట్టణ జనసంఘ సమావేశములో సూచన

ఒంగోలు, ఆగస్టు 16

ఒంగోలు పట్టణ భారతీయ జనసంఘ సర్వసభ్య సమావేశము శ్రీ మంత్రి శివరామ కృష్ణారావు అధ్యక్షతన జరిగెను.

ఒంగోలు పట్టణమునకు 10 మైళ్ళ దూరములోనున్న కొత్తపట్నం సముద్రతీరమును యిటీవలనే పెరిగిన రాకపోకల, రవాణాల అభివృద్ధి దృష్ట్యా, అభివృద్ధి చేయుటకు ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించిరి.

మరియొక తీర్మానములో కొత్తపట్నం నుండి హైదరాబాదుకు ఒంగోలు, నాగార్జునసాగర్‌ల మీదుగా ఒక నూతన రైల్వే లైను నిర్మించుటకు ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి.

పరిపాలనా సౌకర్యము దృష్ట్యా ఒంగోలు జిల్లా యేర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుచూ తీర్మానించిరి.

ఒంగోలు ప్రాంతమును "నీటి కరువు ప్రాంతము"గా పరిగణించి ప్రభుత్వము వారిని సత్వర చర్యలు తీసికొనవలసినదిగా కోరిరి.

ఒంగోలు కళాశాల విద్యార్థి సంఘము ఎన్నిక

ఒంగోలులోని స్థానిక పి.వుకుల (శ్రీ రామశర్మ కళాశాలలో కొత్త సంవత్సరమునకు విద్యార్థి సంఘము యేర్పాటు గావింపబడెను.

ఈక్రిందివారు ఎన్నుకొనబడినారు: శ్రీ నాయని హరిబాబు (మాజీ వలంటీర్ ఆర్గనైజరు) కళాశాల విద్యార్థి సంఘ అధ్యక్షులుగానూ, శ్రీ ఎ రామకృష్ణయ్య (విద్యార్థి సంఘ కార్యదర్శి), శ్రీ టి. విద్యావతి నాటకశాఖ కార్యదర్శి), శ్రీ జి. వెంకటేశ్వరరెడ్డి (క్రీడారంగం కార్యదర్శి).

నూతన కార్యవర్గ యేర్పాటు సందర్భములో గెలుపొందిన వారి గౌరవార్థము జనతా కాలేజీలో సభ యేర్పాటు గావింపబడెను. ఈ సభకు శ్రీ నాయని హరిబాబు (ఫైయర్మన్) అధ్యక్షత వహించిరి.

దక్షిణ కొరియా కొత్త ప్రధాని

అధ్యక్షునిచే కిండోయూన్ నామినేషన్

సియోల్, ఆగస్టు 16

దక్షిణ కొరియా నూతనాధ్యక్షుడు యూన్ బోసున్ ప్రప్రథమ కొరియా ప్రాతినిధ్య ప్రభుత్వానికి ప్రధానిగా కిండోయూన్ (66) ను నామినేట్ చేశాడు. ఈ నామినేషన్‌ను 2 దినాలలోగా కొరియా దిగువ సభ ఆమోదించాలి.

మునుపు సింగ్మన్‌రి హయాంలో మంత్రివర్గాన్నికి అతడే ఏర్పాటు చేసేవాడు. కాని ఇప్పుడు కొత్త రాజ్యాంగము పరికారము నామినేట్ అయ్యే ప్రధానిని దిగువసభ అంగీకరించాలి, అప్పుడు ఆ ప్రధాని తన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేస్తాడు.

కార్లు ఢీకొని సల్గురి సజీవ దహనం

ఢిల్లీలో సెక్రటేరియట్‌వద్ద దుర్ఘటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16

కేంద్ర సెక్రటేరియట్ సమీపంలో రాజపథంపై ఒక కారుతో మరో కారు ఢీకొని వెంటనే మండిపోయిన ప్రమాదంలోని ఆకారులో ఒక స్త్రీతో సహా నలుగురు వ్యక్తులు సజీవంగా దహనమయ్యారు, మరొకరు తీవ్రమైన కాల్పులతో ఆసుపత్రిలో చేర్చబడ్డాడు.

కారులోగల ఆర్గురిలో ఒక్కరు బయట పడగలిగాడు.

ఈ ప్రమాదం 13వ తేదీరాత్రి జరిగింది.

నాణ్యంలేని డి. డి. టి. మందు

ఇల్లెందులో కార్మికుల జీతాలు యిచ్చుటలో జాగు

ఇల్లెందు, ఆగస్టు 16

ఇల్లెందులో డి. డి. టి. శాఖ కార్యాలయము వుంది. యీ కార్యాలయం ద్వారా యీ తాలూకాలోని గ్రామాలలో పర్యటనలు జరిపి, డి. డి. టి. చల్లించుట జరుగుచున్నది. దాదాపు 15 రోజుల నుండి మందు లేక కార్యాలయకార్మికులు వృథాగా వున్నారు. యీ కార్మికులకు 1వ తేదీన యివ్వవలసిన జీతాలు యింతవరకూ యివ్వటం జరుగలేదు. కార్మికులు ఆర్థికముగా యమయాతనలకు గురి అవుచున్నారు. దాదాపు అందరూ అప్పులపాలై కూర్చుండి పస్తులతో రోజులు గడుపుచున్నారు.

తాలూకాలో ఏ గ్రామానైనా మందుతో పిచికారీ తృప్తి చెందకుండా వున్నారు. మందు చల్లినందున ప్రయోజనం లేకుండా పోతున్నది. దోమలు, యీగలు కూడా తక్కువ కాకుండా వున్నవి. దీనికి కారణం మందు నాణ్యమైనది కానట్టు తెలుస్తుంది.

దేశంలో కవిపూజ జరగాలి

"అష్టదిగ్గజములు" ఆవిష్కరిస్తూ డా॥ గోపాలరెడ్డి వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 16

"అష్టదిగ్గజములవంటి కవులుఅమరులు. వారిని గురించి దేశమంతా చదివి ఆనందంపొందాలి. నేడునిజంగా కవిపూజ జరగాలి" అని డా॥ బెజవాడ గోపాలరెడ్డి "అష్టదిగ్గజములు" గ్రంథాన్ని ఆవిష్కరిస్తూ చెప్పారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఎం. ఏ తెలుగు విద్యార్థులు కొంతకాలం క్రిందట "అష్టదిగ్గజములు" అనే శీర్షిక క్రింద ఉపన్యాసపరంపరను ఏర్పాటు చేశారు. అందు చేసిన ఉపన్యాసాలను పుస్తకరూపంలో వెలువడించారు. దాని ఆవిష్కరణ 13వ తేదీన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో జరిగింది. సభకు ప్రొ॥ ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహించారు డా॥ దివాకర్ల వేంకటావధానిగారు అష్టదిగ్గజముల రచనా విశేషములను, ఆ కాలపు పరిస్థితులను గురించి ఉపన్యసించారు. మనుచరిత్ర వసుచరిత్ర మొదలైన ప్రబంధములను చదువుతుంటే ఒక్కసారి మనం దివ్యప్రపంచంలో వుంటామన్నారు విస్తారంగా పద్యాలను చదివి రాయలనాటి జీవితాన్ని వర్ణించారు. తర్వాత డా॥ గోపాలరెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరిస్తూ, యూనివర్సిటీ విద్యార్థులను కొనియాడారు. రచయితలు తమ పుస్తకాలను ఉచితంగా ఇవ్వడం మానివేయాలన్నారు. ప్రజలు, పుస్తకభాండాగారాలు ఉచితంగా ఈ పుస్తకాన్ని కొనవలెనన్నారు. కాలగతిన రాజులు, ధనవంతులు సమసిపోగా, కవిత్వం చిరంజీవిగా నుండగలదు. అదే అమృతం. దాన్ని అందరూ ఆస్వాదించాలి అని శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటించారు.

లావోస్ విప్లవం: అమెరికా జోక్యం

చైనా ప్రధాని ఆరోపణ: లావోస్ ప్రజకు చైనా పూర్తిమద్దతును గూర్చి ప్రకటన

హాంగ్ కాంగ్, ఆగస్టు 16

పూర్వం ప్రపంచంలో సామ్రాజ్యవాద దేశాలు గుడిండి దురాక్రమణలకు పేరుపడినజర్మనీ, జపాన్, ఇటలీలస్థానాన్ని ద్వితీయ ప్రపంచ సంగ్రామం అనంతరం అమెరికా ఆక్రమించిందనీ చైనాప్రధానిచౌఎన్‌లై నిన్న పెకింగ్‌లో ఒక అధికార విందులో పాల్గొంటూ ప్రకటించాడు.

ఇటీవల లావోస్‌లో జరిగిన సైనిక విప్లవంలో కూడా అమెరికా జోక్యం తీసుకుంటున్నట్లు చైనా ప్రధాని ఆరోపించాడు.

నిన్న జపాన్ నుండి కొరియా విముక్తమై 15 సంవత్సరాలు గడచిన సందర్భంగా ఉత్తర కొరియా రాయబారి విందుజేశాడు.

లావోస్ ప్రజలపట్ల చైనా వారికి సంపూర్ణ సానుభూతి ఉన్నదని కూడా నిన్న చైనా ప్రధాని ప్రకటించాడు. అమెరికా సామ్రాజ్య వాదతత్వం క్రింద నలిగి పోకుండా లావోస్ ప్రజలు కావిస్తున్న స్వాతంత్ర్య పోరాటాన్ని చైనా దృఢంగా బలపరచగలదని కూడా శ్రీ చౌ ఎన్ లై అన్నాడు గాని తన ప్రకటనను వివరించలేదు.

ఇండియాకు చైనా అధికారుల ప్రయాణం

ఇండియా, చైనాల మధ్య ఏర్పడిన సరిహద్దు వివాదాన్ని గురించిన సంభాషణల్ని కొనసాగించడానికి చైనా అధికారులిద్దరు నిన్న ఢిల్లీకి బయలుదేరినట్లు ప్రకటించబడింది. వారు: చైనా విదేశాంగ వ్యవహారాల శాఖలోని ఆసియా వ్యవహారాలశాఖ ప్రథమ డైరెక్టర్ చాంగ్ లెన్ చిన్, టిబెట్ ప్రాంతంలోని విదేశాంగ సర్వీసు డైరెక్టర్ యాంగ్ కుంగ్ సు.

స్వాతంత్ర్య దినోత్సవాల్ని చెడగొట్ట తలపెట్టిన అకాలీల అరెస్టు

ఢిల్లీలో ఎర్రకోటవద్ద కొద్దిగా లాఠీఛార్జి కూడా

న్యూఢిల్లీ, ఆగస్టు 16

పాతఢిల్లీలోని శీష్‌గంజ్ గురుద్వారాలో సమావేశమై పంజాబీ సూబా ఉద్యమ నినాదాలతోపాటు గట్టిగా మత ప్రాతిపదికనలు కావిస్తూ ఉద్రేకాన్ని రెచ్చగొడుతున్న వందమంది పైగా అకాలీల్ని నిన్న ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. మరో 70 మందిని ఇతర ప్రదేశాలలో అరెస్టుచేయడం జరిగింది.

సరిగా 7-30 లకు ప్రధానినెహ్రూ ఎర్రకోటపై పతాకాన్ని ఎగురవేసి జాతినుద్దేశించి ప్రసంగించబోతుండగా అక్కడికి ఫర్లాంగున్నర దూరంలోనే ఉన్న శీష్‌గంజ్ గురుద్వారా నుండి ఆకాలీల జట్లు నల్ల వస్త్రాలు ధరించి ఎర్రకోట వద్దకుపోయి ప్రదర్శనలు తలపెట్టారు. వారు ఎర్రకోటకు పోవడానికి ఉద్యమించగానే పోలీసులు అరెస్టు చేశారు.

గాంధీ మైదాన్‌లో సమావేశమైన 2 వేల మంది అకాలీలు పోలీసు బందోబస్తును ధిక్కరించదలచగా కొద్దిపాటి లాఠీఛార్జి జరిగింది. పాతఢిల్లీ రైల్వే స్టేషన్ వైపు పారిపోయిన అకాలీలు తిరిగి సమావేశమై తమ గుండెలు బాదుకుంటూ జాతీయ నాయకుల్ని దూషిస్తూ నినాదాలు ప్రారంభించగా అక్కడగల ఇతర ప్రజానీకం ఎదురు నినాదాలు చేశారు పోలీసులువెళ్ళి ప్రశాంతిని కాపాడారు.

ఈ ఉదయం ఢిల్లీ గురుద్వారా ప్రబంధక కమిటీ అధ్యక్షుడు జ్ఞాన్ సింగ్ వోరాను పోలీసులు అరెస్టుచేసి నట్ డివిజనల్ మేజస్ట్రేట్ ముందుంచగా ఆగస్టు 28 వరకు రిమాండులో ఉంచబడాలని ఉత్తర్వు ఇవ్వబడింది తెయిలు దరఖాస్తుపై రేపు విచారణ సాగుతుంది.

మల్టిపర్పస్ హాయిస్కూలు విద్యార్థి ఎన్నికలు

నిజామాబాదు, ఆగస్టు 16

నిజామాబాదు మల్టిపర్పస్ హైస్కూలులో విద్యార్థిసంఘము ఎన్నికలుజరిగి అధ్యక్షుడుగా వి విజయ్ రెడ్డి, కార్యదర్శిగా కె. వర్ధనరెడ్డి ఎన్నికయ్యారు.

అమెరికన్లకూ, భారతీయులకూ పోలికలు

కలకత్తా హైవేస్ ఇంజనీరు ఘోష్ అనుభవం

వాషింగ్టన్, ఆగస్టు 16

అనేక ముఖ్య విషయాల్లో అమెరికన్లకూ, భారతీయులకూ పోలికలు ఉండటం తనకు ఆశ్చర్యం కలిగించినదని, అమెరికాలో ఆరు నెలలు గడిపిన కలకత్తా హైవేస్ ఇంజనీర్ ధీరేంద్రనాథ్ ఘోష్ అన్నారు.

భారతదేశానికి బయలుదేరేముందు ఆయన ఒక పత్రికా ఇంటర్వ్యూ జరిపారు. మూడు అమెరికన్ రాష్ట్రాలలో రహదార్ల (హైవేస్) నిర్మాణంలో వివిధ దశలను పరిశీలించే నిమిత్తం ఆయనతోపాటు పాట్నాకు చెందిన హైవేస్ ఇంజనీర్ శ్రీ ఎస్. బి. పి. సిన్హా కూడా అమెరికాలో పర్యటించారు.

తాము కలుసుకొన్న అమెరికన్లలో చాల మంది "భారతీయులను గురించి తెలుసుకోవాలని ఎంతో కుతూహల" పడున్నారనీ, తమ పర్యటనలో వారడిగిన వివిధ ప్రశ్నలకుసమాధానాలు ఇస్తూండేవారమని ఆ పశ్చిమ బెంగాల్ ఇంజనీర్ చెప్పారు.

వారు అనేక తమాషా అయిన ప్రశ్నలు చేసేవారు. భారతదేశాన్ని గురించి వారు చదివిన పుస్తకాల మూలంగా అర్థం చేసుకొన్న విజ్ఞానంతో మమ్ములను చూస్తూండేవారు. ఆ పుస్తకాలలో 6 చాలవరకు పాతవి. అందుచేత ప్రస్తుత భారతీయ జీవితం గురించి వారికి స్పష్టంగా తెలియలేదు. వారి మనస్సులోని ఉద్దేశ్యాలనూ, అనుమానాలనూ విశదీకరించేందుకు వారిని ప్రశ్నలు వేయమని మేము కోరుతూండేవారం. మా ఆచార వ్యవహారాలకు వారి వాటికి ఎంతో పోలిక ఉండటంవిని ఆశ్చర్యపడుతూండేవారు

భారతదేశాన్ని గురించి ఇతోధికంగా అమెరికన్ పత్రికల్లో వార్తలు వేయటం ఎంతో సహాయభూతంగా ఉంటుందని ఘోష్ అన్నారు. భారతదేశం సాంఘికంగా, ఆర్థికంగా పొందుతున్న అభివృద్ధిని వార్తా పత్రికలు పుస్తకాలు సమగ్రంగా తెలియజేయలేవేమోనన్నారాయన.

సైప్రస్ రిపబ్లిక్ అవతరణ

నికోసియా, ఆగస్టు 16

ఈవేళ సైప్రస్ రిపబ్లికు ఏర్పాటైనది.

అందుకు సంబంధించిన కాగితాలన్నింటిపైనా సైప్రస్ అధ్యక్షుడు ఆర్చిబిషప్ మకారియస్, ఉపాధ్యక్షుడు డా॥ ఫజిల్ కుచక్‌లుసంతకాలు చేశారు.

ప్రజాస్వామ్య వ్యవస్థల అవతరణలో యీదినం ప్రధానమైన దినమని మకారియస్ అన్నాడు.

డా॥ ప్రసాద్, భారతాహార మంత్రుల రష్యా పర్యటన

శ్రీ రాజాజీ ప్రాతికూల్యం

కోయంబత్తూరు, ఆగస్టు 16

రాష్ట్రపతి డా॥ ప్రసాద్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆహార మంత్రులు యీ మధ్య రష్యా పర్యటనకు వెళ్ళి రావడంపట్ల రాజాజీ తన ప్రాతికూల్యాన్ని ప్రకటించారు. చైనా-ఇండియా సరిహద్దు వివాదం పరిష్కారమైన పిమ్మట ఇలాంటి పర్యటనలు జరిపితే బాగుండేదని రాజాజీ భావించారు.

రష్యాలోఉన్నా, చైనాలోఉన్నా ప్రపంచంలోని కమ్యూనిస్టులంతా ఒక్కటే అని స్వతంత్రపార్టీ నాయకుడు అన్నారు.

సుజాత్‌నగరులో "మహిళా మండలి" ఏర్పాట్లు

శిరిపురం, ఆగస్టు 16

ఖమ్మం జిల్లా యిల్లెందు తాలూకా సుజాత్‌నగర్ (శిరిపురం



తేలిక వాయిదాలు

అదనపు ధర లేకుండా..

● ఈ అవకాశము కొద్ది కాలము మాత్రమే.

● అన్ని ఉషా సీలింగ్ ఫ్యాన్లకు బంట్ కాలే లేదా గుంటలుంటి డీలర్ జీవితమును నిశ్చితపరచు పని ఖాళీలుకుకోండి.

ఉషా

సదమ్మలకు అత్యధిక లాభదాయకమైన పంకా

కే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా

తెలుగు:- (1) మెసర్స్ ఏజంట్స్ & డిస్ట్రిబ్యూటర్స్ ప్రయివేట్ లిమిటెడ్ 106 సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్.

(2) మెసర్స్: సథూలాల్ జి. 87, ఎ. రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

గురువారం, ఆగస్టు 18

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 కర్ణాటక సంగీతము, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ఇండియన్ మార్ట్యూన్స్ 8-35 హిందూస్థానీ సంగీత పరిచయము, 8.45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము పెయింట్, వార్నిష్, లక్క పరిశ్రమ రూపకము (రెండవభాగం) విజ్ఞానతరంగాలు, సినిగీతి, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ), 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-50 తె-వా, 2-00 పాండు రంగ పరాలే: సితార్, 2-10 ఉ-వా, 2-30 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కె.ఎం. బేగ్: భజలేం. 7-30 హాడా పుడి రాయుళ్లు: పిక్నిక్కుల్లో, పార్టీల్లో -వ్రసంగము- న్యాయమూర్తి కె భీమ శంకరం, 7-40 విరామ సంగీతము, 7-45 మద్రాసు వలె, 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామసంగీతము 8-45 పాండురంగ్ పరాలే: సితార్: 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ నాటక కార్యక్రమము కమలము-రొట్టె, నాటిక (విజయవాడ నుండిరిలే) 10-30 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.(ఇ మీ (612) కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8-45 ప్రసారసమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1-00 పి. బాల భారతీ దేవి, 1-30 హైద్రాబాదు ఎ వలె, 2-10 ఎన్. కేళి: వేణువు, 2-20 పి. బాల భారతీ దేవి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 వ్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామ స్థుల కార్యక్రమము, రామచంద్రులు నాపై- రామదాసు కీర్తన, నూతన పరికరాలు: జపాన సేద్యపద్ధతులు: వ్రసంగము, పురాణ కాలక్షేపము: అక్షయకుమార వధ ఎ. మల్లికార్జునయ్య, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? చేయంగలవిన్నపాలు, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 అం-వా, 9-15 లలిత సంగీతం: జి. భావ నారాయణ, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తి గేయము, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 నిడమానూరు రంగయ్య: నాదస్వరం, 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసారసమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే), 1-00 నిడమానూరు రంగయ్య: నాదస్వరం, 1-30 రేడియో కళాశాల "దూ థీ బాయ్స్ హోల్" రూపకము (8 వ భాగం), రేడియో అనుసరణ: ఎమ్. సూర్య కాంత, 1-50 తె-వా 2-00 ప్రసార సమాప్తి.

3-00 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 3-45 మాధ్యమిక పాఠశాలకు, 4-15 వాతావరణ సూచన, వ్రసార సమాప్తి.



గ్రైపోజోన్ గ్రైప్ వాటర్

GRIPOZONE GRIPE WATER for children

హితవుగానుండి, శుబ్రపరుచు ఆరోగ్యమునిచ్చుటకు అవుసరమైనదేనమ్మ

జోన్ కెమికల్ కంపెని, బొంబాయి-13

"సదరన్ రోడ్‌వేస్ పార్శిల్ సర్వీస్ ఎంతైనా నమ్మదగినది"

నిపుణమైన నిర్వహణ

సదరన్ రోడ్‌వేస్ దక్షిణ ఇండియాలో బృహత్తర మార్గజాలము

మీ పార్శెలు చంటిబిడ్డలా చూసుకుంటాం

ఖచ్చితాలకు ఉపయోగింపబడే అమూల్యము అతి సున్నితము అయిన ఉపకరణాలను ఒకచోటనుండి మరోచోటకు దించాలంటే సదరన్ రోడ్‌వేస్‌వారి సేవ సదా మీకు ఉంటుంది. సరకులను ఎత్తి దించేవారి శిక్షణ సరకుల నిపుణమైన నిర్వహణకు ప్రత్యేక శిక్షను పొందియున్నది. లారీలు ఎప్పుడూ కుదుపులు త్రోపులు లేకుండా అపాయంలేని ఒకే వేగంలో నడుపబడును.

టివియస్ సదరన్ రోడ్‌వేస్ పార్శిల్ సర్వీస్ ఇంకా ఈ ఇతర లాభాలను పొందింపజేస్తుంది.

- ప్రతిలారీ సేవనులో బయలుదేరుటకు ముందు శ్రద్ధగా కాపాడేయబడును.
- లారీలు తప్పక టైము షెడ్యూలును అనుసరించును.
- మీకు కావలసినప్పుడు ఇండివిడ్ ఏర్పాటుచేసుకోవచ్చు.
- దినసరి 19,254 మైళ్లదూరము 57 మార్గాలలో 129 లారీలు నడుస్తున్నాయంటే అతివిశాలంగా విస్తరించుకుందన్నమాట
- సరకులు బట్వాడా అయేవరకు వాటిని అతి జాగ్రత్తగా 307 సేవనులలో గల గిడ్డంగులలో భద్రపరిచెదరు.

సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్, మధురై (టివిఎస్ యూనిట్)

రాష్ట్రాభ్యుదయానికి నడుం వంచి శ్రమిస్తామని ప్రమాణం చేయాలి

స్వాతంత్ర్యదిన సందేశంలో ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైద్రాబాద్, ఆగస్టు 15

రాబోవు మూడవ ప్రణాళికా కాలంలో రాష్ట్రాని కి ఇతోధికంగా పుష్టి, జీవం, బలం, ఆనందం సాధించటానికై ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రజలంతా నడుం వంచి శ్రమించటానికి పునః ప్రమాణము చేయవలెనని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య స్వాతంత్ర్య దినంనాడు ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రంనుంచి ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రి సందేశం పూర్తి పాఠం యిది:—

"స్వాతంత్ర్యం వచ్చి పదమూడు ఏళ్ళయింది. ఏటేటా యీ స్వాతంత్ర్య దినాన్ని దేశంలో ప్రజలంతా ఒక పెద్ద పండుగగా ఉత్సాహంతో జరుపుకుంటారు. ఇది సంతోష సమయము. శతాబ్దాలకొద్దీ పర పాలన క్రింద అణిగి నలిగిపోయిన జాతికి శాంతిమార్గాన స్వేచ్ఛ లభించి మళ్ళీ సుఖంగా, సగర్వంగా, సంతృప్తితో జీవించటానికి అవకాశం కలుగజేసిన ఆ స్వాతంత్ర్య దినం శాశ్వతంగా స్మరణీయమే. మనం దసరా, దీపావళి, మొహర్రం మొదలైన పండుగలను ఏటేటా యెటువంటి పరిస్థితులలోనైనా జరుపుకుంటూవుంటాం. ఎందుకంటే, వీటి ప్రాముఖ్యం అట్లాంటిది. అవి మనకు జ్ఞప్తికి తెచ్చే సన్నివేశాలు, అందించే సందేశాలు మన సామాన్యదైనందిన జీవితానుభవాలకు అతీతమైన శాశ్వతమైన విలువగలిగి యేకాలంలోనైనా మనలో ఉన్నతాదర్శాలు, ఉత్కృష్టాశయాలు రేకెత్తించి మనశ్శాంతి చేకూర్చగలవు. భారత స్వాతంత్ర్య దినంకూడా అట్లాంటిదే. స్వాతంత్ర్య సిద్ధియేకాక, మన నాయకులు ఆ స్వాతంత్ర్యాన్ని సాధించిన పద్ధతికూడా మన దేశానికేగాక సర్వ మానవజాతికి గణనీయమైన నవ్యమైన ఒక మహోత్కృష్ట మార్గాన్ని సూచించేది కావటంవల్ల ఆగస్టు 15 అన్ని కాలాలపాటు స్మరణీయమైన సంతోష దినముగా ఉండగలదు. భారత దేశంలోనూ, భారతీయులున్న ఇతర దేశ ప్రాంతాల్లోనేగాక ప్రపంచములో నలుమూలలా విజ్ఞులైనవారు, ఆలోచనాపరులుఉన్నచోటల్లా యీ రోజున నమ్రతతో మహాత్ముని ఆదర్శాలను, ఆయన భారత స్వాతంత్ర్య సిద్ధికై అనుసరించిన విధానాలను మానవజాతి పురోభివృద్ధికై ఆయన అందించిన సందేశాలను స్మరించుకుంటూవుంటారు.

ప్రణాళికల ప్రధానోద్దేశం

సాధారణంగా పరిచితమైన మార్గాలలో, అంటే దౌర్జన్య పద్ధతులమీద స్వాతంత్ర్యసిద్ధి పొందేవారు అపాయాలకూ, కష్టాలకూ చాలా కాలము గురికాక తప్పదు. కాని చాలవరకు అపరిచితమై, నూతనమైన అహింసా మార్గాన పోరాడవలసివచ్చిన భారతీయులు అంతకంటే నూరు రెట్లుగా యిక్కట్లు పడవలసివచ్చింది. కాని నిద్రాణమైన జాతిని తమ ఆత్మబలం చేత ప్రబోధించి అమోఘ శక్తిమంతముగా చేయగలిగిన నాయక శ్రేణి లభించటంచేత వారిపై గల సంపూర్ణ విశ్వాస బలంపట్లనూ, సిద్ధింపనున్న మహోదయ బలంపట్లనూ ఆ యిక్కట్లు అన్నీ మన ప్రజలు భరించి గట్టు యెక్కారు. కాని స్వాతంత్ర్యము రాగానే విశ్రాంతి తీసుకోగలిగిన పరిస్థితులు కనబడలేదు. స్వాతంత్ర్యంతో పాటు బాధ్యత యెక్కువ కావటము, దాంతో యింకా శ్రమించి పని చేయవలసిన అగత్యం తప్పలేదు. అనేక శతాబ్దాల దాస్య ఫలితముగా యేర్పడ్డ ఆర్థిక, సాంఘిక దుస్థితులను మార్చి మళ్లీ దేశాన్ని సంపన్నముగా, సస్యశ్యామలముగా జేసి ప్రజలకందరికీ సుఖ జీవనావకాశాలు కల్పిస్తేకాని అంత కష్టపడి సంపాదించిన స్వేచ్ఛ ఫలవంతం కాదు. అట్లాంటి సాంఘిక పరిణామమే ప్రధానోద్దేశంగా ప్రణాళికలనేవి యేర్పడ్డవి. కావలసిందంతా ఒక ఐదేళ్ళల్లోనో, పదేళ్ళల్లోనో అయ్యేదికాదుకాబట్టి, అన్ని రంగాలలో ఒక క్రమపద్ధతిని అభివృద్ధి సాధించి, దేశంలో ఆకలి, క్షామం, నిరుద్యోగం, విద్యాహీనత, అనారోగ్యం మొదలైనవి నిర్మూలించవలసివుంది. భూగర్భంలోనూ, భూమిమీదగూడా మనకు చాలినంత సహజ సంపదవుంది. కాని దీనిని ఫలవంతముజేసి ఉపయోగించుకోవాలంటే శాస్త్రీయజ్ఞానం వల్ల నేడు లభ్యమయ్యే పరికరాలన్నీ మనం సేకరించుకుని శ్రమపడాలి. క్రొత్తగా పెద్ద పెద్ద నీటి వనరుల పథకాలు, జలవిద్యుత్పథకాలు, కర్మాగారాలు, రోడ్లు, వంతెనలు, విద్యాలయాలు, వైద్య సౌకర్యాలు మొదలైనవి దేశంలో నలుమూలల ప్రారంభించి నడుపవలసివుంది. దీనికి అనేక కోట్ల రూపాయల ధనం కావాలి. లెక్కలేనంతమంది తర్ఫీదైన నిపుణులు కావాలి. ఇంతటి ప్రహ్మాండమైన కార్యక్రమాన్ని 40 కోట్ల ప్రజల జీవన పరిమాణం పెంచి నవయుగం స్థాపించే పని- ఎంతటి ప్రతిభాశాలురైనా ఒక్కరాయకులచేతగానీ, ప్రభుత్వం చేతగానీ కాదు. దేశంలోని సామాన్య ప్రజలందరూ చేదోడువాదోడుగా నిలిచి సహకరిస్తేనే యీ ప్రణాళికల లక్ష్యసిద్ధి కాగలదు. అందువల్లనే వీటిని ప్రజా ప్రణాళికలన్నాం. ప్రజలు నడిపి విజయవంతం చేయవలసిన ప్రణాళికలు. మొదట్లో ప్రభుత్వమే ప్రణాళికా కార్యక్రమమును ప్రకటించి ప్రారంభించి చాలా భాగం నడిపించవలసివచ్చినా, క్రమక్రమంగా ప్రజాబాహుళ్యం దీని తత్వాన్ని గ్రహించటంతోపాటు దాటి బాధ్యతకూడా హెచ్చుతూ వచ్చింది. రెండవ ప్రణాళిక నిర్మాణము చాలావరకు ప్రజలు వ్యక్తపరిచిన అవసరాలు, కోరికలు, సలహాల మీద ఆధారపడ్డది. ముఖ్యంగా గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమమంతా ప్రజల చేతుల్లోనే పెట్టితే సర్వోత్తమమనే నిర్ణయంపట్ల ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సూత్రం అంగీకరింపబడి, యిప్పుడు కొన్ని రాష్ట్రాలలో అమల్లో పెట్టబడుతున్నది. మన రాష్ట్రం యీ విషయములో ముందంజ వేయటం అందరికీ తెలిసిన విషయమే. అన్ని జిల్లాలలో జిల్లా పరిషత్తులు, 235 బ్లాకులలో పంచాయతీ సమితులు యేర్పరచి, అభివృద్ధి కార్యక్రమాలన్నీ వీటికే అప్పగించేశాం. ఈ సంస్థలు గ్రామ స్థాయిలో పంచాయతీలద్వారా ప్రజలే యిప్పుడు తమ ప్రాంతాల పురోభివృద్ధికి బాధ్యులైనారు.

ప్రణాళికా కార్యక్రమంలోని యితర రంగాలన్నిటిలోగూడా యిదే మాదిరి మన రాష్ట్రం తక్కిన రాష్ట్రాలన్నిటికంటే ముందు నడువక పోవచ్చు. కాని అంతగా వెనుకబడిందికూడా కాదు. అనేక విషయాలలో సంతృప్తికరంగా లక్ష్యాలు సాధించాం. ఆంధ్ర ప్రాంతములో మొదటి ప్రణాళికకు కేటాయించిన మొత్తం అంతా ఖర్చుపెట్టబడింది. రెండవ ప్రణాళిక యిప్పుడు 4 ఏళ్లు గడచి ఐదో యేడు నడుస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించి కూడా యిప్పుడు ఐదుమిరుసు కాలుగేళ్లు కావస్తున్నది. ఈ కాలపు ఏళ్ళలో జరిగిన కార్యక్రమాన్ని పరిశీలిస్తే రెండవ ప్రణాళికకూడా మనం విజయవంతంగా ముగించగలుగుతున్నామని స్పష్టమవుతుంది. మొత్తం ప్రణాళిక కేటాయింపు 175.74 కోట్ల రూపాయలలో, రు. 132 కోట్లు మొదటి నాలుగేళ్ళలో వ్యయము అయింది. ఈయేడు యింకా రు. 44 కోట్లకుపైగా ఖర్చుపెట్ట నిర్ణయించాము. ఈ నాలుగేళ్లలోనే 10.94 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అదనముగా పండించగలిగాం. 304 బ్లాకుల్లో, అంటే మన రాష్ట్రములో 19505 గ్రామాలలో యిప్పుడు నిర్విరామముగా సమాజ వికాస కార్యక్రమం జరిగిపోతున్నది. పెద్దవీ, చిన్నవీ, మధ్యతరగతివీ ప్రాజెక్టులు కొన్ని పూర్తి చేయబడ్డవి. కొన్నిటి మీద పని నడుస్తున్నది. అన్నిటికంటె ముఖ్యమైన నాగార్జున సాగర నిర్మాణము అనుకున్నదానికంటె త్వరగా సాగిపోవటం ముదావహం. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో నీటి పారుదల సౌకర్యాలను అదనంగా 6.40 లక్షల యకరాలకు కలుగజేయాలని లక్ష్యం పెట్టుకున్నాము. అప్పుడే 4.84 లక్షల యకరాలకు యిది సిద్ధించింది. విద్యుచ్ఛక్తి విషయంలో మచ్‌కుండ్, రామగుండం, తుంగభద్రా పథకాలక్రింద వేసుకున్న ప్రణాళికా లక్ష్యాలు అప్పుడే సిద్ధించినవి. రెండవ ప్రణాళికా కాలంలో 1,027 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయవలెనని అనుకున్నాము. ఇప్పటికే 1,719 గ్రామాలకు సప్లయి చేయగలుగుతున్నాం. పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం మొదట్నించీ వెనుకబడి ఉన్నది. అందుకని వీలైనంతవరకు పెద్ద పరిశ్రమలను, ఇక్కడ నెలకొల్పడానికి సర్వవిధాలా ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం స్వంత బాధ్యతమీద కొత్తగూడెంలో పెద్ద యెరువుల ఫ్యాక్టరీ నెలకొల్పుతున్నది. కేంద్ర ప్రభుత్వం తమ సింథెటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీని హైద్రాబాదులో నెలకొల్పటానికి నిశ్చయించారు. ఒక చిన్న ఉక్కు కర్మాగారం కూడ మన రాష్ట్రంలో నెలకొల్పటానికి అవకాశాలున్నాయి. ఒక మెషీన్ టూల్స్ ఫ్యాక్టరీ హైద్రాబాదులోను, మెరైన్ డీసెల్ ఇంజన్స్ ఫ్యాక్టరీ విశాఖపట్నంలోనూ నెలకొల్పబడవచ్చు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని కాగితపు మిల్లు రోజుకు 10 టన్నుల కాగితం తయారుచేస్తున్నది. దీన్ని 50 టన్నులకు పైగా పెంచేటట్లు వృద్ధిచేయటానికి యంత్రాలు సేకరించబడుతున్నవి. గూడూరులోని పింగాణి ఫ్యాక్టరీ గూడా వృద్ధిచేయబడుతున్నది. సహకార పద్ధతిమీద కొత్తగా 6 పంచదార మిల్లులు గూడా నెలకొల్పబడుతున్నవి. ఆంధ్ర ప్రాంతంలో రోడ్లు రవాణాను జాతీయంచేసే పని తృప్తికరంగా సాగిపోతున్నది. కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలలో రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ బస్సులు యిప్పుడు నడుస్తున్నవి. త్వరలో గుంటూరుకు కూడా యీ సౌకర్యం వస్తుంది.

మన రాష్ట్రంలో విద్యావ్యాప్తికై కేటాయించే మొత్తాలు యేటేటా యెక్కువచేస్తూ వున్నాం. ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత పాఠశాలలు, వృత్తి, సాంకేతిక విద్యా సంస్థలు నిరంతరము పెరుగుతూ వున్నవి. ఈ ప్రణాళికా కాలంలో అదనంగా ఒక క్రొత్త ఇంజనీరింగు కళాశాల, 9 పాలిటెక్నిక్‌లు యేర్పడ్డవి. ఇదే మాదిరి వైద్య సౌకర్యాలు గూడా నిత్యం వృద్ధి పొందుతున్నవి. ఈ నాలుగేళ్ళలో వైద్యశాలల్లో అదనంగా 1,651 పడకలు చేర్పబడ్డవి. 182 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 116 వివిధ రకాల క్లినిక్కులు నెలకొల్పబడ్డవి. వైద్య విద్యా సౌకర్యాలు గూడా అనేక విధాల పెంపొందటం గమనించదగ్గది.

కాని ఈ రెండు ప్రణాళికల కాలంలో సాధించిన విజయాలకంటె అనేక రెట్లు అభివృద్ధి సాధించినప్పుడే అన్ని వర్గాల ప్రజలకూ సుఖం, సంతృప్తిగల జీవనం యేర్పడగలదు. ఇంత పెద్ద దేశంలో అల్లాంటి మహోన్నతాదర్శం సిద్ధించటానికి యింకా ఒకటి తర్వాత ఒకటి చాలా ప్రణాళికలు నడుపవలసి వుంటుంది. ఇప్పుడు మూడవ ప్రణాళిక అంచనాలు ప్రకటించబడ్డవి. మన రాష్ట్రానికి కూడా మూడవ ప్రణాళికమీద 505 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయవలెనని రాష్ట్ర సలహా సంఘం సూచించింది. బహుశా మూడవ ప్రణాళిక నిశ్చిత రూపం బయలుపడేటప్పుడు యీ మొత్తం తగ్గింపబడవచ్చు. పరిమితమైన మన ప్రస్తుత ఆర్థిక బలాన్ని బట్టి యీ కేటాయింపులు కూడా నిర్ణయించుకోవాలి. ఎంత మొత్తం నిర్ణయించినా దాన్ని ఖర్చుపెట్టి ప్రణాళికా కార్యక్రమం కొనసాగించి అన్ని రంగాలలో రాష్ట్రానికి ఇతోధికంగా పుష్టి, జీవం, బలం, ఆనందం సాధించే బాధ్యత మన ప్రజలందరిదీనీ. ఈ మహా లక్ష్యసిద్ధికై నడుంవంచి శ్రమించటానికి ఆంధ్రప్రదేశ్‌లోని సోదర సోదరీ మణులంతా యీ స్వాతంత్ర్యదినశుభ సమయాన పునః ప్రమాణంచేయాలి.

రు. 5/- లకు రేడియో



ఈ రేడియో విద్యుత్ మరియు బ్యాటరీ లేకుండా శ్రావ్యమైన సంగీతము నిచ్చును. మా నూతన స్కీము ప్రచారమునకై యిది ప్రవేశపెట్టబడుచున్నది పూర్తి తృప్తి నొసంగును. లేనియెడలడబ్బువాపసు నిరాశ చెందక వెంటనే ఆర్డర్లు పంపండి.

American Radio House, Goal Bagh/ R- 10/ Amritsar

22 వ సంయుక్త వారము

గురుదత్స్

చాంద్ ప్రభాత్ హైద్రాబాద్.

3 ఆటలు: 3-15, 6-30 మరియు 9-30 గం॥

అలంకార్ సికింద్రాబాద్.

6-30, 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

(Trupix)

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890

హైద్రాబాద్, ఆగస్టు 16

బంగారం	188-0-0
ఆర్నోక్‌చీఫ్	188-4-0
సవరన్	87-8-0
వెండి 100 తు॥	228-0-0
చిల్లర తు॥ 1 కి	2-4-0

నేటిరాత్రి నేటిరాత్రి

పక్షిరాజా వారి

* విమల * (తెలుగు)

సాగర్ హైద్రాబాద్. & అజంతా సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.

మరియు రాజరాజేశ్వరి- వరంగల్.

(Trupix) —ఛత్రియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రతి సన్నివేశము ఆశ్చర్యము గొల్పును.

శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి

వీరజగ్గడు (తెలు॥)

మాటలు, పాటలు: ఆరుద్ర. సంగీతం: పామర్తి. నిర్మాత: యర్రా అప్పారావు.

కమల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.

ఆటలు: 6-30 మరియు 9-45 గం॥

హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

మరియు లక్ష్మి - వరంగల్.

(Nima) —పూర్ణా విడుదల.

19-8-60 (శుక్ర) మ॥ 12-30 నుండి జమ్‌ఖుద్‌లో ప్రారంభము.

"బాజీగర్" చిత్ర నిర్మాతలు సమర్పించుచున్న మరొక అద్భుత చిత్రము.

ముకుల్ పిక్చర్స్ సమర్పించు ఆర్. ఎల్. సూరిస్

"సూపర్ మ్యాన్"

తా॥ నిరూపరాయ్, జైరాజ్, నీత, తివారి, రేణుమాకర్, హెలెన్. (సూపర్ డాగ్ అండ్ గుఱ్ఱము).

దర్శకత్వం: అనంతశాకూర్ సంగీతం: సర్దార్ మాలిక్ లిరిక్స్: ప్రేమ్‌ధవన్

జమ్‌ఖుద్ మహల్ హైదాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.

శుక్ర, శని, ఆదివారములు ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30. శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) —మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 విరామ సంగీతం, 7-45 రాగం, తానం పల్లవి (మదరాసు నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 అం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 జాతీయ నాటక కార్యక్రమము కమలము-రొట్టె, నాటిక హిందీ మాతృక: గిరిజా కుమార్ మాథూర్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,

టెండరు నోటీసు

దిగువ నుదాహరించిన పనులకు పి. డబ్ల్యు. డి. కంట్రాక్టర్లు మరియు ప్రఖ్యాత కంపెనీలలో రిజిష్టరైన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి:-

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా ఖరీదు	డిపాజిట్ పైకం (పనియొక్క అంచనా ఖరీదులో 1 శాతం)	టెండర్ ఫారము ఖరీదు	పూర్తి చేయవలసిన గడువు
		రు.	రు.	రు.	
1.	కాగ్నిస్ డ్రయినేజి పనులతో మండమారి (శాండూరు కాలరీలు) వద్ద లేయింగ్ కాలనీ రోడ్లు.	2,67,500/-	2,675/-	5/-	టెండర్ అంగీకరించిన తేదీ నుండి 12 నెలలు

1 టెండర్లు 12-9-1960 సా॥ 5-00 గం॥ అందునట్లు పంపవలెను.

2 టెండర్లు 15-9-1960 సా॥ 4-00 గం॥ తెరువబడును.

3. క్వాంటిటీలు, స్పెసిఫికేషనుల షెడ్యూలులో టెండరుఫారములు పేమాష్టర్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O లేక ఏజంట్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లి P. O. లేక సెక్రెటరీస్, సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, మెహర్ మంజిల్, ఖైరతాబాద్ P. O. హైద్రాబాద్-4 (ఆం ప్ర) వారి కార్యాలయములు నుండి పనిరోజులలో ఆఫీసువేళలు సా॥ 2-00 నుండి 5-00 గం॥ మధ్యన పైన పేర్కొనబడిన పనికి యెదురుగా చూపబడిన డబ్బు చెల్లించి పొందవచ్చును.

4. కోరబడిన డిపాజిట్ పైకమును పేమాష్టర్, సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ P. O. లేక ఏజంట్, సింగరేణి కాలరీస్, కంపెని లిమిటెడ్, బెల్లంపల్లి P. O. కార్యాలయములలో నగదు లేక గవర్నమెంటు సెక్యూరిటీలలో చెల్లించవచ్చును.

5. గెలుపొందిన టెండరుదారు అగ్రిమెంటు బాండుమీద సంతకము పెట్టు సమయమున అంచనా ఖరీదులో 1% అదనపు డిపాజిట్ పైకము చెల్లించవలెను.

6. ఎమ్. డి. ఎస్. ఎస్. ప్రకారము పని నిర్వహించవలెను.

7. ఏ కారణములు చూపక ఏ టెండరైన పూర్తిగాగాని లేక కొంత భాగముగాని లేక ఏ టెండరైన లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు దిగువ సంతకము చేసినవారు హక్కు గలిగియున్నారు.

జనరల్ మేనేజర్,
ది సింగరేణి కాలరీస్ కంపెని లిమిటెడ్.,
కొత్తగూడెం కాలరీస్ P. O. (ఆంధ్ర ప్రదేశ్)

బాంబే పేపర్ బ్యాగ్ కంపెని

కమాల్ ఖాన్ దేవిడి, బేగంబజార్ హైదరాబాదు (ఆం. ప్ర.)

ఓరియంట్ బ్రాన్, పెస్టుకోస్టు, సల్ఫైట్, అండ్ గ్రిస్ ప్రూఫ్‌లలో మిషన్ తయారీ పేపర్ బ్యాగ్స్‌లకు డీలర్లు

మరియు ప్లాస్టిక్ బ్యాగ్స్

షామానిక్‌జీ పాసు & కంపెనీకి

(పేపర్ బ్యాగ్స్ తయారీ చేయువారు)

ఆంధ్రప్రదేశ్‌లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు

ఫ్యాక్టరీ :- 58, సి. లామింగ్టన్ రోడ్, మరాఠా మందిర్ ఎదుట, బొంబాయి-8.

ఆఫీసు :- 28, కేశవ్‌జీ నాయక్ రోడ్, చాంద్‌రామ్‌జీ బిల్డింగ్ షాప్ నెం: 48 బొంబాయి-9.

A. A.

మెషినరి అమ్మకం

1. ఖండసారి చక్కెర మిల్లులు—25 టన్నులు, 50 టన్నుల చెరుకును ఆడగల శక్తి గలవి.
2. పవర్‌తో పనిచేయు చెరుకు క్రషర్లు—అన్ని సైజులలో.
3. సెంట్రిఫ్యూగల్ పంపులు (12" × 10"; 10" × 8"; 8" × 6")
4. పచ్చిబియ్యం పాలిషింగ్ కోనులు, పెల్లర్లు, సెపరేటర్లు మొ॥
5. క్యాస్టు ఐరన్ పైపులు & స్పెషల్స్.

పూర్తి వివరములు:

చోడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్స్,

పోస్టు బాక్సు నెం. 8. కాకినాడ (ఆం, ప్ర)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ

నెల్లూరు

పనిపేరు : శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజికి బిల్డింగ్సు కట్టుట. తిరుపతి - చిత్తూరుజిల్లా.

సూపరింటెండింగ్ ఇంజనీరుగారి ఆఫీసులో 10-9-60 న పైపనికి యల్. యస్. ఫారములో సీల్డుటెండర్లు తీసుకొనబడును A క్లాసు కంట్రాక్టర్లనుండి.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	-	రూ. 10.20.
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేదీ	}	31-8-1960
టెండరు ధరావతు రుసుము	-	రూ. 37500/-

మీర్ బహీరుద్దీన్ అహమద్ జంగ్,
సూపరింటెండింగ్ ఇంజనీరు
నెల్లూరు, సర్కిల్, నెల్లూరు.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltdat the Golkonda printing Press Hyderabad A. P.

విద్యార్థులకు మతనైతిక బోధన

పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ నివేదికపై చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 16

కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ శాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రతింపుల సంఘం మతనైతిక బోధనపై మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ నాయకత్వాన నియమితమైన సంఘం సమర్పించిన నివేదికను యీ వేళ సుదీర్ఘంగా చర్చించింది. కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె.ఎల్. శ్రీమాలి సమావేశానికి అధ్యక్షత వహించారు.

నివేదికలోని సిఫారుసులను ఆమోదించవలసిందేనని సభ్యులు సర్వ సామాన్యంగా అభిప్రాయపడ్డారు. వాటిని అమలు జరిపేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. సిఫార్సులను సాధ్యమైనంత త్వరలో అమలు జరపాలని చాలా మంది అభిప్రాయపడ్డా, ఏ సంస్థద్వారా వాటిని అమలు జరిపించాలి అనే విషయమై అభిప్రాయభేదాలు పొడచూపాయి. సిద్ధాంత దృష్ట్యా యీ విషయాన్ని పరిశీలించగూడదని కూడా వారు సూచించారు. మతబోధనను నిర్వహించే బాధ్యతను ప్రభుత్వం స్వీకరించడం ఎంతవరకు యోగ్యమనే విషయమై కొందరు సభ్యులు సందేహం వెలిబుచ్చారు.

విద్యార్థులకు మతనైతిక విలువలను బోధించేటప్పుడు మత ప్రవక్తలు రుషుల ప్రవచనాలతోపాటు, ప్రముఖ శాస్త్రజ్ఞులు రాజకీయ వేత్తల రచనలనుకూడా పాఠ్యవిషయంగా పెట్టాలని సమావేశంలో కొందరు సూచించారు. అంతఃకరణ పేరుతో మత బోధనకు అభ్యంతరం చెప్పేవారి విషయంకూడా చర్చకువచ్చింది. మత బోధకు అనువైన పాఠ్యప్రణాళిక విషయంకూడా సభ్యులు చర్చించారు. పాఠ్య ప్రణాళిక విద్యార్థియొక్క సమగ్ర వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా వికసింపజేసేదిగా ఉండాలని సభ్యులు సూచించారు.

మతబోధన చేయడానికి బదులు, ప్రాథమిక, సెకండరీ దశలలో అన్ని మతాల సమైక్యతను విద్యార్థులకు తెలియపరచడానికి కృషిచేయడం అవసరమనీ, ఇందుకోసం అనువైన పాఠ్యపుస్తకాలు తయారు చేయాలనీ ఒక సూచన జరిగింది. ఇక నైతిక బోధన అధ్యాపక ద్వారాకంటే ఆచరణద్వారా జరపడం ఎక్కువప్రయోజనకారి అనిఒక సభ్యుడుసూచించాడు.

కేంద్ర విద్యాశాఖ సలహాదారు శ్రీ ప్రేం కిర్పాల్ నివేదికను స్థూలంగా వివరిస్తూ విద్యార్థులకు శాశ్వతమైన విలువలను సమైక్యతను బోధించడమే ముఖ్యలక్ష్యంగా ఉండాలన్నారు.

ఆన్నిదశలకు అనువైన పుస్తకాలు తయారు చేయాలనీ కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఆధ్వర్యాన నెలకొల్పిన కేంద్ర సంస్థద్వారా యీ పుస్తకాలను తయారు చేయించి పంపకంచేసే కార్యక్రమాన్ని నిర్వహించాలనీ శ్రీ కిర్పాల్ సూచించారు.

4 వ సంయుక్త వారము
జీవన్ ఫిలిమ్స్ వారి

పతివ్రత

(తెలుగు)

తా॥ సావిత్రి, రాజసులోచన, జి. వరలక్ష్మి, ఎస్. వి. రంగారావు, జెమినీ గణేశన్.

రాజేశ్వర్

సికింద్రాబాదు:
ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్
—జాగృతి పిక్చర్స్ రిలీజ్.
(Nima)

13 వ వారము
కమాల్ అమ్రోహీవారి

దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి

రాయల్

హైద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

అఫ్గనిస్థాన్‌లో రెండు పాక్ విమానాల దింపివేత

రావల్పిండి, ఆగస్టు 16

కాందహార్ విమానాశ్రయంలో (అఫ్గనిస్థాన్ లోనిది) రెండు పాకిస్తాన్ విమానాలను బలవంతాన ఆఫ్‌గన్ ప్రభుత్వం దింపివేసింది. ఈవిషయం కాబుల్ రేడియోద్వారాప్రసారమైంది.

ఈ వార్త మినహాయిస్తే పాకిస్తాన్ అధికారులకు పాక్ విమానాలు ఎందుకు అటకాయింపబడి దింపివేయబడినవో కారణాలు తెలియవట.

అందుకని నిన్న పాకిస్తాన్‌లోని ఆఫ్‌గన్ రాయబారిని పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి ఇక్రముల్లా పిలిపించి అనేక ప్రశ్నలువేసిసమాచారం రాబట్టడానికి కృషిచేశారు.

అకాలీ ఖైదీల నల్ల జండాల ప్రదర్శనం

అంబాలా జైలులో "నిరసనదినం"

అంబాలా, ఆగస్టు 16

శిరోమణి అకాలీదళంపిలుపు ననుసరించి నిన్న నిరసనదినం జరుపుతూ అంబాలా జైలులోని అకాలీ ఖైదీలు నల్లజండాల ప్రదర్శనజరిపారు. నిన్న వారు ఉపవాసంకూడా ఉన్నారు.

ప్రస్తుతం అంబాలా జైలులో 2800 మంది అకాలీ ఖైదీలున్నారు.

సింగరేణి బొగ్గుగనులపై పూర్తిగా ప్రభుత్వ కంట్రోల్

హైద్రాబాద్, ఆగస్టు 16

ఇంతవరకూ బొగ్గు ఉత్పత్తిలో ప్రయివేటు, పబ్లిక్ రంగాల సమష్టి కృషితో నడిచిన సింగరేణి కాలరీల కంపెనీ యిక పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధీనంలోనికి వచ్చింది. ఆ కంపెనీకిగల రు. 8 కోట్ల మేరు పెట్టుబడిలో రాష్ట్రానికి 60శాతం. కేంద్రానికి 40 శాతం మేర్లున్నవి.

తృతీయ పంచవర్ష ప్రణాళిక కొరకు సంవత్సరానికి 60 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని సంకల్పించబడింది. ఇది తృతీయ ప్రణాళికలో సంకల్పించినదానికంటె రెట్టింపు. కొత్తగూడెం, బెల్లంపల్లి, ఇల్లెందులలో 17 గనుల్ని యీ సంస్థ నడుపుతున్నది 26000మంది యిందు పనిచేస్తున్నారు.

ఏలూరు మునిసిపల్ చైర్మన్ అస్తమయం

హైద్రాబాద్, ఆగస్టు 16

ఇక్కడికి చేరిన వర్తమానాన్నిబట్టి ఏలూరు మునిసిపాలిటీ అధ్యక్షుడు శ్రీరామరాజు వెంకటరావు నిన్న సాయంత్రము ఆకస్మాత్తుగా చనిపోయారు.

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏలూరు క్లబ్‌లో జరిగిన ఉత్సవంలో ఆయన పడిపోయిప్రాణాలువిడిచారు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు అంత్యక్రియలకు అనేకమంది ప్రజలు, ప్రముఖులు హాజరైనారు.

శ్రీ కృష్ణా గ్రంథాలయ ఎన్నికలు

కాణిపర్తి, ఆగస్టు 16

శ్రీ కృష్ణా గ్రంథాలయం సర్వ సభ్య సమావేశము జరిగి కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు జరిగినవి. శ్రీ యండపల్లి రాఘవరెడ్డి, శ్రీ బి జనార్దనరెడ్డి, శ్రీ జి. రఘురామయ్య, శ్రీ పి. కమలాకర్ రావు, శ్రీ చకిలం వెంకటయ్య, శ్రీ జి సమ్మయ్య అధ్యక్ష, ఉపాధ్యక్ష కార్యదర్శి సహాయ కార్యదర్శి, కోశాధిపతి పుస్తక భాండాగార నిర్వాహకుల పదవులకు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు. గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామశరణము మరియు నర్‌పంచ్ సలహాదారులుగా నియమించబడినారు.

వాణిజ్యప్రకటనలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, ఆగస్టు 16
(వల్లా ఒక్కంటికి 120 పౌండ్లు)

నానకరాంలు	69-0-0	72-0-0
గర్కలు	59-0-0	62-0-0
పాలకుర్కులు	65-0-0	68-0-0
24 నంబర్లు	75-0-0	77-0-0
బంగారుతీగెలు	71-0-0	75-12-0
గుజ్జులు	68-0-0	71-0-0
గొట్టెబియ్యం	59-0-0	61-0-0
కుసుమబియ్యం	66-0-0	67-8-0
దొడ్డు బియ్యం	61-8-0	64-0-0
తెలిసరు నం॥	64-0-0	66-8-0
సాంబర్లు పా॥		
కొత్త సాంబర్లు	79-0-0	81-0-0
నూకలు	42-0-0	50-0-0
వరంగల్ సాం. పా॥		
బన్సీగోధుమలు	78-0-0	80-0-0
కుస్మలు	64-0-0	67-0-0
కందులుపెద్దవి కొ॥	53 0-0	55-8-0
కందులుచిన్నవి కొ॥	47-0-0	49-12-0
మినుములు	52-8-0	56 4-0
పెసలు	49 0-0	49-4-0
బెల్లం	55-0-0	63-0-0
పసుపు కొ॥	44-0-0	43 12-0
బెల్లకొన్నలు	49-0-0	51-8-0
పచ్చ కొన్నలు	45-0-0	47-0-0
మిరపకాయలు	22[illegible]-0-0	275-0-0
పసుపు	184-0-0	186-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-8-0	13-8-0
చింతపండు కొ॥	80 0-0	115-0-0
నల్లవులువలు	39-12-0	41-8-0
తెల్లనువ్వులు	148-0-0	165-0-0
నల్లదలు	46-0-0	47-0-0
పెద్ద కందిపప్పు	78-0-0	80-0-0
చిన్న కందిపప్పు	65-0-0	70-0-0
సెనగపప్పు	58-0-0	59—0
పెసరపప్పు	70-0-0	75-0-0
మినుపపప్పు	75-0-0	77-0-0
ఆముదాలు	73-0-0	76-0-0
లంకపిండి	48-0-0	49-0-0
ఇలాతికాయ చి॥	80-0-0	83-0-0
యెర్రనువ్వులు	124-0-0	126-0-0
గలబొబ్బర్లు	53-0-0	54-8-0

(12 శేర్ల మణుగు)

అల్లం	8-0-0	10-8-0
యెల్లిగడ్డ	5-0-0	7-0-0
పల్కుమావె	21-10-0	
ఆలుగడ్డ	4-8-0	5-4-0

(16 శేర్ల మణుగు)

ధనియాలు	18-8-0	20-8-0

తుప్రకారము యీరోజు అయిన ధరలుచ్చాయించాము. గిట్టినసరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

6 వ సంయుక్త వారము.
భార్గవీ ఫిల్మ్స్

దేవాంతకుడు

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి, యస్. వి. రంగారావు.

దీపక్ - హైద్రాబాదు.
మినర్వా - సికింద్రాబాదు.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు
మార్కండేయ - వరంగల్.
అశోక్ - నిజామాబాదు.
(Nima) ఈస్టు ఇండియా రిలీజ్.

8 వ సంయుక్త వారము
సుఖీభవ వారి:

భక్త శబరి

(తెలుగు)

రహత్ - ముషీరాబాద్.
రీగల్ - హైద్రాబాద్.
ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సు బుకింగ్
సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ విడుదల.

(మొదటిపేజీ తరువాయి)

నకై ప్రభుత్వం తలపెట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పరిశీలించారు దేశాహార అభివృద్ధిత్తిసాధనకై ప్రభుత్వం నిర్మిస్తున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు, తుంగభద్రప్రాజెక్టు ప్రారంభించనున్న వంశధార, పోచంపాడు ప్రాజెక్టుల ప్రాధాన్యాన్ని ముఖ్యమంత్రివివరించారు. వంటనిండా వస్త్రం కావాలి, అభివృద్ధికి అనుగుణమైన విద్యకావాలి. రాష్ట్రాన్ని పారిశ్రామికం చేయాలి ఇందుకై ప్రజలు ప్రభుత్వమూ కూడా శ్రద్ధవహించాలి. అందుకని రాష్ట్ర ఆర్థిక సౌభాగ్యానికి, ధ్యాన్యాభివృద్ధి సాధనకుగారు మనందరం జీవితాల్ని పునరంకితము చేయాలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య స్వాతంత్ర్యదిన ప్రసంగములో ఉద్బోధించారు.

రాష్ట్రపతి పతకాలు పోలీసు ఉద్యోగులకు బహూకరణ

ఈ పెరేడు సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసెస్ డ్రయివర్ ఆపరేటర్ శ్రీ తాడి సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు ప్రథమ బటాలియన్ జమేదారు శ్రీ గురుబచన్‌సింగ్, 5వ బటాలియన్ కానిస్టేబుల్ శ్రీ బత్తిన రామయ్య, సి ఐ. డి. ఉద్యోగులు శ్రీ వెంపల్లి వెంకట రమణ (అనకాపల్లి), శ్రీ మల్లెల సత్యనారాయణ పకు రాష్ట్రపతి పతకాలను బహూకరించారు. వీరుకావించిన అనన్యసాధారణ సేవను గురించి అడిషనల్ ఎస్. పి శ్రీ శివకుమారలాల్ వివరాలను చదివారు.

అనేకచోట్లఉత్సవాలు

అబిడ్‌రోడ్ అమెరా గ్యారేజివద్ద మాజీ సైనికుల బ్రహ్మాండమైన సమావేశం స్వాతంత్ర్య దినోత్సవావసరాన జరిగింది.

ఆది హిందూగరల్స్ హైస్కూలు వద్ద మేయర్ శ్రీ దుసాజ్ జాతీయ పతాకము ఎగుర వేశారు. పిల్లలకు మిఠాయి పంచబడింది.

బొగ్గులకుంటలోని వినోబా మైదానములో రాంకోట్ మండల కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ సి. శ్రీరాములు పతాకవందనము జరిపారు. కార్యదర్శి శ్రీ నరసింలు ప్రసంగించారు.

విడుదల చేయబడిన ఖైదీల సహాయకసంస్థ ఆధ్వర్యాన ధాగి కైలు ఆఫీసులో పతాకము ఎగుర వేయబడింది. డా॥ రంగాచార్యులు, డా॥ ఎ. ఆర్. వీరస్వామి ప్రసంగించారు. సంస్థ కార్యదర్శి శ్రీ సి బి. కపాడియా కృషిని వారభినందించారు.

రాజాబహద్దర్ వెంకట్రామారెడ్డి మహిళా కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవము జరుపబడి పి డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు జాతీయపతాకం ఎగురవేశారు. శాసన మండలి అధ్యక్షులు శ్రీ మాడపాటి హనుమంతరావు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రసంగించారు.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు (డామ్)

టెండర్ నోటీసు

నెం. 29/టి.పి. 8/60-61 తి. 8-8-1960

నాగార్జునసాగర్ ప్రాజెక్టు, ఆంధ్ర ప్రదేశ్, కేంద్ర ప్రభుత్వ లేక యే ఇతర రాజధానియొక్క రిజిష్టరైన (A & B) తరగతి కంట్రాక్టరులనుంచి దిగువ పనులకుగాను సీల్డుటెండర్లు 8-9-1960 సా॥ 4-00 గం॥ వరకు నాగార్జునసాగర్ ఆనకట్ట బిల్డింగులు మరియు రోడ్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (విజయపురి దక్షిణ) మిర్యాలగూడ తాలూకా, నల్గొండ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌చే స్వీకరించబడును, అదేరోజు సా॥ 4-15 గంటలకు టెండర్లు తెరువబడుతాయి.

టెండరు షెడ్యూళ్ళు, ఇతర డాక్యుమెంట్లు పై ఇంజనీరు కార్యాలయమునుండి ఒక్కొక్క సెట్టుకు రు. 5-10 న పై. చెల్లించిన ఆఫీసు వేళలలో 16-8-60 నుంచి 7-9-60 వరకు పొందవచ్చును.

క్రమ సంఖ్య	పని పేరు	కోరబడిన డిపాజిట్ పైకం	పూర్తిచేయవలసిన గడువు	కాంట్రాక్టు స్వరూపము
1.	హిల్ కాలనీలో కిచెన్ బ్లాక్ మరియు ప్రాజెక్టువాస ప్రక్క భాగపు మొదటి అంతస్తులో అదనపునుగదుల నిర్మాణము.	రూ. 1825/-	4 నెలలు	లంప్సమ్

ప్రకటన

మ్యాట్రిక్ ప్యాసై 1-8-1960 తేదిన 15 నుండి 25 సం॥ మధ్య వయస్సు గల స్త్రీ అభ్యర్థులు తెలుగు మీడియము ద్వారా సెకండరీ గ్రేడు ట్రేనింగ్ రెండేండ్ల కోర్సు, బేగంపేట ట్రేనింగ్ స్కూల్‌లో నెల ఒక్కంటికి రూ. 35-00 స్టయిపెండు పై ట్రేనింగ్ పొందదలచినవారు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ గర్ల్సు స్కూల్ కార్యాలయము బషీర్‌బాగ్ (గాంధీ మెడికల్ కాలేజి ఎదురుగా) లో తమతమ సర్టిఫికట్లతో ఇన్‌స్పెక్టర్‌ను మధ్యాహ్నం మూడు గంటల నుండి 5 గంటల వరకు 22 వ ఆగస్టు లోపున చూడగలరు. మిగత వివరములు ఆఫీసులో తెలుసుకొనగలరు.

పిల్లల తండ్రి వివేకవంతులు అనేక సమస్యలుంటాయి. కుటుంబే బట్టలు మంచి సంవత్సరం కూడా పనికిరావాలని మీరు ఆశిస్తారు. దూరదృష్టితో వ్యవహరిస్తారు.

శారీరకంగానే కాక మానసికరీతిగా కూడా పిల్లవాడు పెరిగి పెద్దవాడౌతాడు. అతని భవిష్యత్తును గూర్చి మీరు ఆలోచించవలసి వుంటుంది. కుర్రాడు పెద్ద చదువులు చదువుకోవాలి. సాధ్యమైతే విదేశాలకు కూడా వెళ్లాలి. దీనికంతకూ ఎంతో పెట్టుబడి అవుసరమౌతుంది.

ఇప్పటిలాగే దూరదృష్టితో వ్యవహరించి సమయానికి డబ్బు చేతికి వచ్చేలాగ చూడండి. ఇందుకు ఒక్కటే సులభమైన మార్గం వుంది — జీవిత భీమా. విద్యావట్టా (Education Policy) ను తీసుకొని చిన్న మొత్తాలుగా అదా చేయండి. అదే మీ కుమారుడు చదువుకుంటుకు, భవిష్యజ్జీవన విధానానికి తోడ్పడుతుంది.

జీవిత భీమాకు ప్రత్యామ్నాయం లేదు